SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చందా వివరాలు

	ఏజంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
సంవత్సరం చందా	26-00	31-20
అర్ధసంవత్సరం	13-00	15-60
మూడు మాసములు	6-50	7-80

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ బుధవారం 2-8-1972 Regd H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 121, 6 పుటలు వెల 16 పైసలు కస్టమ్స్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

22 కే. టి. బంగారు అందమైన నగలు & ఆకర్షణీయమైన వెండి పాత్రలు
మా సీలు నాణ్యతకు ప్రతిరూపము
బాపాలాల్ & కం.,
నగల వ్యాపారస్థులు, రతన్ బజారు, మద్రాసు-3

303883

మిగులు భూమి పంపిణీ కార్యక్రమం డిసెంబరు 31 నాటికి పూర్తి

భూ సంస్కరణల బిల్లును సెలక్ట్ కమిటీకి నివేదించాలని కోరుతూ అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

దుర్భిక్ష ప్రాంతాలలో గరిష్ఠ కమతాలకు రాయితీ: స్త్రీల ఆస్తికి రక్షణ కలిగించామని శ్రీ పి. వి. వివరణ

"బ్యాంకుల్లో విపరీతంగా డిపాజిట్లు పెరిగిపోయినయ్యి టయా య్!"

"మరి అప్పులు ఇచ్చే సంఖ్య పెరగడం లేదేం?"

ఆంధ్రపత్రిక ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 1:

నిరంతరం దుర్భిక్ష పరిస్థితులకు లోనయ్యే ప్రాంతాలకు భూపరిమితుల విధింపు చట్టంలో సదుపాయం కలిగించడం జరిగిందని, ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి ఉదయం శాసన సభలో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల, వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి బిల్లును పెలక్ట్ కమిటీ పంపడానికి ముఖ్యమంత్రి సభవారికి నివేదిస్తూ ఈ చట్టాన్ని ఉల్లంఘించే వారిపై తీవ్ర చర్యలు గైకొనగలమని హెచ్చరించారు.

సభాపతి శ్రీ పీడతల రంగారెడ్డి అధ్యక్షస్థానంలో వున్నారు.

ముఖ్యమంత్రి బిల్లును గురించి వివరిస్తూ మిగులు భూములు నిర్ణయాన్ని ఆర్. డి. ఓ. స్థాయిగల అధికారి అధ్యక్షతనగల ట్రిబ్యునల్ తేల్చుతుందని. మిగులు భూములు వున్నవారు నిర్దేశించిన గడువులోగా ట్రిబ్యునల్‌కు తెలియజేయాలని అన్నారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో యింకా ఇలా అన్నారు:

"ఈ బిల్లు వ్యవసాయరంగంలో సామ్యవాదచర్య, భూస్వామ్యరంగంలో వున్న అసమానతలను తొలగించడానికి ఉద్దేశించబడింది. అధికోత్పత్తికి దోహదం చేస్తుంది. ఈ సంస్కరణలవల్ల లభించే భూమిని, భూమి లేని వారికి కొంత అయినా యివ్వాలనిసంకల్పించాం.

భూ గరిష్ఠ పరిమితి శాసనాలు ఇది వరకూ వచ్చాయి. అవి కట్టుదిట్టంగా అమలు జరగలేదు. అందువల్ల రెండు మూడేళ్లుగా భూసంస్కరణలు గురించి పునరాలోచన పునఃపరిశీలన జరిగింది. అందుకే ఇప్పుడు ఈ బిల్లు చేసట్టాము. కేంద్ర భూ సంస్కరణల సంఘంవారు చేసిన సూచనలను అనుసరించే ఈ బిల్లు తీసుకు వచ్చాము.

ఇప్పుడు దాదాపు అన్నిరాష్ట్రాలలోను ఒకే దృక్పథంగల ప్రభుత్వాలుపుండడంవల్ల భూసంస్కరణలవిషయంలో భేదాభిప్రాయాలు లేవు.

కేంద్ర భూసంస్కరణల సంఘం, కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికను అనుసరించి రెండు పంటలుపండే భూపరిమితి 10—18 ఎకరాల మధ్య ఉండాలని నిర్ణయించడం జరిగింది. మన రాష్ట్రంలో తరచు కరువు కాటకాలకు గురియయ్యే ప్రాంతాలు ఉన్నాయి. వారికి ప్రత్యేక సదుపాయాలు కలుగజేయాలని నేను ముఖ్యమంత్రుల సమావేశంలో చెప్పాను. వారికి ప్రత్యేకసదుపాయం కలిగించాలని ముఖ్యమంత్రుల సమావేశం అంగీకరించింది. దానికి అనుగుణంగా మెట్ట ప్రాంతంలో దుర్భిక్షానికి గురి అయ్యే భూమిల విషయంలో 20 శాతం మినహాయింపు యిచ్చాము.

లోగడ, కమతాల నిర్ణయంలో వ్యక్తిని ప్రాతిపదికగా తీసుకోవడంవల్ల అనర్థాలు వచ్చాయి. పెంటలు భూమి కూడా మిగులక పోవడంవల్ల భూ సంస్కరణలు హాస్యాస్పదం అయ్యాయి. అందుకే ఇప్పుడు కుటుంబాన్ని ప్రాతిపదికగా తీసుకున్నాము.

అవిభక్త హిందూ కుటుంబానికి వున్న అధికారాలు తీసుకోలేదు. లేని అధికారాలు ఇవ్వలేదు.

యుక్త వయస్సు వచ్చి వివాహం కాని కుమార్తెకు, కుమారులకు వెనకటిబాటు కలిగించాము.

రాష్ట్రంలో భూముల వర్గీకరణ గురించి కేంద్ర సంఘం కాగాని, మెట్ట రెండు రకాలుగా విభజించాలన్నారు. అయితే మేము లోగడ వున్న ఎనిమిది రకాలుగా విభజించవచ్చునని, అని కోర్టుల సవాళ్లను కూడా తట్టుకున్నాయని మేము కేంద్రాన్ని ఒప్పించడం జరిగింది.

గరిష్ఠ పరిమితికి మించి భూమి వున్న వారు నిర్ణీత కాలంలో అధికారులకు తెలియజేయాలి. ఆర్. డి. ఓ. పరిధిలో ఒక ట్రిబ్యునల్ వుంటుంది. వారు మిగులు భూములను తేల్చుతారు. అంతేగాక ప్రత్యేకంగా నియమించబడే సిబ్బంది, గ్రామాలకు పోయి గ్రామ సభలు పెట్టి మిగులు భూములను తేల్చుతారు.

స్త్రీ ఆస్తికి రక్షణ

స్త్రీ ఆస్తికి రక్షణ కల్పించాము. కుటుంబంలోని మిగులు భూమి క్రింద స్త్రీ ఆస్తిని అప్పగించాలనిప్రయత్నిస్తే సాగదు. కుటుంబాన్ని తీసుగొని భూమిలో దామాషా పద్ధతిలోని స్త్రీ ఆస్తిని తీసుకుంటాము.

మిగులు భూమిలో 50 శాతం బలహీన వర్గాలకు పంపిణీ చేస్తాము. ఆ వర్గాలకు గృహ నిర్మాణానికి కూడా ఈ భూమిలో కేటాయింపు చేస్తాము.

మిగులు భూమి తీసుకున్న వారికి పరిహారం చెల్లింపు గురించి ప్రసావించి ముఖ్యమంత్రి యిలా అన్నారు,

ఆయా వ్యక్తులు చెల్లించే భూమిశిస్తును అనుసరించి 10 నుంచి 50 రెట్లు పరిహారం చెల్లించబడుతుంది. పరిహారంగా ప్రభుత్వం చెల్లించే మొత్తం గణనీయమైనది కాదు. ప్రభుత్వ తాపాలు, భూమి పరిస్థితి

(మిగతా 3 వ పేజీలో)

కాంగ్రెస్‌లో శ్రీ రంగా చేరిక

స్వతంత్రపార్టీ విచార ప్రకటన

హైదరాబాదు, ఆగస్టు 1: స్వతంత్ర పార్టీ సంస్థాపకులలో ఒకరైన ఎన్. జి. రంగా ఆ పార్టీనుంచి రాజీనామా చేసి, శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వానికల కాంగ్రెసు పార్టీలో చేరుతున్నామని స్వతంత్రపార్టీ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షుడు శ్రీ గొట్టు లచ్చన్నకు ఒక లేఖ వ్రాశారు.

శ్రీ రంగా విజయవాడనుంచి జులై 19న వ్రాసిన ఈ లేఖను 31వ తేదీన సాంపేటలో శ్రీ లచ్చన్న అందుకున్నారు.

జులై 30—31 తేదీలలో రాజధానిలో సమావేశమైన రాష్ట్ర స్వతంత్రపార్టీ కార్యవర్గం శ్రీ రంగా స్వతంత్రపార్టీని వదిలి పెట్టి కాంగ్రెసులో చేరుతున్నందుకు బాధను వెలిబుచ్చింది.

ఈ కార్యవర్గ సమావేశం ఆమోదించిన తీర్మానంలో దేశంలో ప్రజాస్వామ్యం హరింపబడుతున్న సమయంలో ప్రజాస్వామ్యవాదు లందరూకలసి ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయాలని జరిపే ప్రయత్నాలకు మద్దతు నిచ్చే ఉద్దేశ్యంతో స్వతంత్రపార్టీని బలపరచాలని కార్యకర్తలకు అభిమానులకు విజ్ఞప్తి చేయడం జరిగింది.

గుంటూరులో ఇందునిమిత్తం అక్టోబరు మొదటివారంలో పార్టీ కార్యకర్తల శిబిరాన్ని నడపడానికి, నవంబరు మొదటివారంలో పార్టీ మహాసభ జరపడానికికూడా కార్యవర్గ సమావేశం తీరా నించింది.

ఆగస్టు 19—20 తేదీలలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం, సర్వసభ్య సమావేశం విజయవాడలో ఏర్పాటు చేయడానికి కూడా తీర్మానించారు.

—:o:—



కేంద్ర ప్రభుత్వ సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖల మంత్రి శ్రీ ఎ. కె. గుజ్రాలు జులై 28 న హైదరాబాద్‌లో ఉర్దూ అభివృద్ధికి సంబంధించిన ఉన్నతాధికార సంఘ సమావేశంలో పాల్గొన్నారు.

గడ్డం రోజంతా సున్నగా ఉండాలంటే?

న్యూఢిల్లీ, ఆగస్టు 1: రోజంతా గడ్డం మున్నగా వుండే విధంగా గడ్డం చేసుకోవాలంటే ఏం చెయ్యాలి?

ఉదయం నిద్రలేచిన వెంటనే క్షవరం చేసుకోకుండా సాధ్యమైనంత ఆలస్యంగా గడ్డం గీసుకోండి. అప్పుడంటే కన్నా ముఖ్యం ఏమిటంటే మీ ముఖాన్ని వేడి నీళ్లతో బాగా తడవడంగాని, లేదా గడ్డం గీసుకునే ముందు వేడి నీళ్లతో స్నానం చెయ్యడం గాని చెయ్యకండి.

ఇది రేజరు తయారుచేసే వారి ప్రకటన కాదు. ప్రసిద్ధ బ్రిటిష్ వైద్య పత్రిక లాన్‌సెట్ ఈ సలహాలు ఇచ్చింది.

నిద్రలేచిన తర్వాత మొదటి నాలుగు గంటల్లో గడ్డం మీద వెంట్రుకలు తొందరతొందరగా పెరిగిపోతాయని ఆ పత్రిక తెలియజేసింది. అందువల్ల ఆఫీసుకు పరిగెత్తే ముందు గడ్డం గీసుకోవడం మంచిది.

12 రాష్ట్రాలలో కనీ వినీ ఎరుగని దుర్భిక్షం: రాజ్యసభలో షిండే ప్రకటన

సహాయ చర్యలు ప్రారంభమైనట్లు కేంద్ర వ్యవసాయ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 1:

12 రాష్ట్రాలలో దుర్భిక్షం ఏర్పడినట్లు తెలియవచ్చిందని, పరిస్థితిని జాగ్రత్తగా గమనించి చూడడం, అవసరమైన సన్నాహం చేసుకునివుండడం అవసరమని, వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు రాజ్యసభలో చెప్పారు.

సావధాన తీర్మానానికి బదులు చెబుతూ ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సహాయ చర్యలు చేపట్టాయని ఆయన తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖరీఫ్ పంటలను సాధ్యమైనంత ఎక్కువగా రక్షించడానికి ఒక అత్యవసర ఆహార ఉత్పత్తి కార్యక్రమం రూపొందించబడుతున్నదని అది చేపట్టబడుతుందని ఆయన వెల్లడించారు.

ఈ సంవత్సరం దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడినట్లు బీహార్, గుజరాత్, కేరళ, మణిపూర్, ఒరిస్సా, రాజస్థాన్, త్రిపుర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు తెలియజేసినవని శ్రీ షిండే అన్నారు.

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలో కిందటి సంవత్సరంనుంచి దుర్భిక్ష పరిస్థితి కొనసాగుతున్నది.

నీటి పారుదల సౌకర్యం లేని ప్రాంతాలలో ఖరీఫ్ పంటల రాబడి అవకాశాలు రానున్న కొద్ది వారాల్లో వర్షాలు పడడం పై హెచ్చుగా ఆధారపడి వుంటాయని శ్రీ షిండే తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్ద ఆహార ధాన్యాల నిల్వల పరిస్థితి "సుఖప్రదమైన" రీతినే ఉన్నదని, ప్రజలకు పంపిణీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలు కోరే సమంజసమైన కోర్కెలన్నింటినీ పూర్తిగా తీర్చడం జరుగుతున్నదని శ్రీ షిండే వివరించారు.

పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయవలసిందని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సలహా యివ్వడం జరిగింది. ప్రస్తుతం దేశంలో మొత్తం 1,25,000 చౌక ధరల దుకాణాలు నిర్వహించబడుతున్నాయి.

పరిస్థితిని జాగ్రత్తగా గమనించి అవసరమైన సన్నాహాలు చేసుకోవలసి వున్నప్పటికీ అనవసరమైన భయానికి లోను కానక్కర లేదని, శ్రీ షిండే చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలనుంచి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుంటున్నామని, ఎలాంటి క్లిష్ట పరిస్థితి వచ్చినా వారి సహకారంతో దానిని అధిగమించవచ్చునని కేంద్రం విశ్వసిస్తున్నదని ఆయన తెలిపారు.

జులై నెల ప్రథమార్థంనుంచి దేశంలోని పెక్కు ప్రాంతాలలో వర్షాభావ స్థితి ఏర్పడిందని, ఫలితంగా వరి నాట్లు ప్రధానమైన ఖరీఫ్ పంటల నాట్లు దెబ్బతిన్నవని శ్రీషిండే చెప్పారు.

దుర్భిక్ష పీడిత ప్రాంతాలలో వారికి ఉపాధి సమకూర్చే కార్యక్రమాలు, తక్కువ వడ్డీకి బురాణాల పంపిణీ, తాగే నీటి సరఫరా మొదలైన సహాయ చర్యలను రాష్ట్ర ప్రభుత్వాలు చేపటా యని ఆయన వెల్లడించారు.

కేంద్ర పరిశీలక బృందాలు, ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఒరిస్సా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలను సందర్శించాయి. ఒక బృందం ప్రస్తుతం త్రిపురలో పర్యటిస్తున్నది. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన సందర్భాలలో తాత్కాలిక ఋణ సహాయం కూడా సమకూర్చబడిందని మంత్రి చెప్పారు.

ప్రస్తుతం వున్న చిన్న, మధ్య రకపు, పెద్ద రకపు నీటి పారుదల నిర్మాణాలన్నింటినీ అహోరాత్రాలు పని చేసే విధంగా సక్రమ రూపంలోకి తేవడానికి అత్యవసర ఆహారోత్పత్తి కార్యక్రమం క్రింద కృషి జరుగుతుంది. కాల్వలు మొదలైన వాటిమీద నీటిని వినియోగించుకొనడానికి పంపుసెట్లు సరఫరా, వ్యవసాయావసరాలకు ప్రాముఖ్య మిచ్చి విద్యుత్ సరఫరా, అసంపూర్తిగా వున్న చిన్న రకపు నీటి పారుదల నిర్మాణాలన్నింటినీ ప్రాధాన్య ప్రాతిపదికన్నా పూర్తి చేయడం కూడా ఈ కార్యక్రమం క్రింద జరుగుతాయి.

వచ్చే రెండు మూడు వారాల్లో వర్షాలు పడినట్లయితే ఎరువులు, క్రిమి సంహారక ఔషధాలు తక్షణం సరఫరా చేయడానికి ఏర్పాట్లు జరుగుతాయి.

ఖరీఫ్ పంటల కొరతను భర్తీ చేయడానికి గాను రాబీ పంటలు, వేసవి ఉత్పత్తిని పెంచడానికి భారీ కార్యక్రమం రూపొందించబడుతుంది.

పరిస్థితి కనీ వినీ ఎరుగని విధంగా వున్నదని చెబుతూ, సంఘ వ్యతిరేక శక్తులు ఈ పరిస్థితిని ఉపయోగించుకోకుండా నిరోధించడానికి ప్రజల సహకారంతో ధైర్యం కలిగించడానికి పార్టీ విభేదాలతో నిమిత్తం లేకుండా అందరూ సహకరించాలని శ్రీ షిండే విజ్ఞప్తి చేశారు.

సి. పి. ఐ. సభ్యుడు శ్రీ జస్. ఎ. అహ్మద్ మాట్లాడుతూ, వచ్చే పది పదిహేను రోజులో వర్షాలు సరక పోతే అర్హులైన అనేక మంది మరణించవచ్చునని అన్నారు.

బెంగాల్లో దుర్భిక్ష నివారణకు రు. 5 కోట్లు

కేంద్రం మంజూరులపై రాజ్యసభలో చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1: పశ్చిమబెంగాల్‌లో దుర్భిక్ష పరిస్థితి ఎదుర్కొనడానికి నిధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర అవసరాలను తీర్చేందుకు కేంద్రఆర్థిక మంత్రిత్వ శాఖ కోటి రూపాయలు మంజూరు చేసిందని, యిదిగాక వ్యవసాయ ఉపకరణాల నిమిత్తం స్వల్ప కాలిక ఋణంగా కేంద్ర వ్యవసాయశాఖ కోటి రూపాయలు మంజూరు చేసిందని ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

సిమ్లా ఒప్పందం

లోక్‌సభ ధృవీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1: లోక్‌సభ నేడు సిమ్లా ఒప్పందానికి తన ఆమోదాన్ని తెలిపింది.

—:o:—

పట్టభద్రులైన గిరిజనులకు నిరుద్యోగ భృతి

హైదరాబాద్, ఆగస్టు 1: పట్టభద్రులైన గిరిజనులు నిరుద్యోగులుగా వుంటే వారికి నిరుద్యోగ భృతి ఇచ్చే పథకాన్ని గత మార్చి నుంచి రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపు తున్నది.

గ్రాడ్యుయేట్‌కు నెలకు రు. 100, పోస్టుగ్రాడ్యుయేట్‌కు నెలకు రు. 150 చొప్పున ఈ భృతి ఇవ్వబడుతున్నదని ఇంతవరకు ఎనిమిది మంది గ్రాడ్యుయేట్లకు, ఒక పోస్టు గ్రాడ్యుయేట్‌కు ఇస్తున్నామని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ కె. భీమ్‌రావు నేడు చెప్పారు.

రాజధానిలో కాబరె నర్తకిపై పోలీసుల అత్యాచారం సంఘటన

శాసనసభలో చర్చ: హోంమంత్రి ప్రకటన

అసమంజసంగా వున్నందుకు సభ్యుల ఆగ్రహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 1: రాజధానిలోని ఒక హోటల్‌లో "కాబరెట్" నర్తకిపై కొంత మంది స్థానిక పోలీసు అధికారులు జరిపినట్లుగా ఆరోపించబడుతున్న అమానుష కృత్యాలు నేడు రాష్ట్ర శాసన సభలో ప్రతిధ్వనించాయి.

సికింద్రాబాద్‌లోని "మాంటోగోమో" అనే హోటల్‌లో జరిగిన ఈ సంఘటనపై హోంశాఖామంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు చేసిన ప్రకటనను అనుసరించి చాలా సేపు జరిగిన చర్చలో మంత్రి అన్ని పక్షాలకు చెందిన పలువురు సభ్యుల అతి నిశిత విమర్శకు గురి అయ్యారు. నిన్న సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపాటి శ్రీకృష్ణ ఈ సంఘటనను గురించి ఒక సానిక ఆంగ్లపత్రికలో వచ్చిన వార్తను సభ దృష్టికి తెచ్చినప్పుడు ఇచ్చిన వాగ్దానం ప్రకారం మంత్రి నేడు ఒక ప్రకటనను సభలో ప్రశ్నోత్తరాల సమయానంతరం చేశారు.

తమ ప్రకటనలో మంత్రి వెల్లడించిన అసంపూర్ణమైన సమాచారంపట్ల అందుకొరకు అప్పటి వరకు ఆసక్తితో ఎదురు చూస్తున్న సభ్యులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేయడమే గాక, ఆగ్రహంగా కనిపించిన సభాపతి విమర్శకు కూడా మంత్రి గురి కావడం జరిగింది.

ఆరు రోజుల క్రితం రాజధానిలోనే శాంతి భద్రతలు కాపాడవలసిన పోలీస్ అధికారులే జరిపిన ఈ అత్యాచారాలను గురించి మంత్రి తమంతట తాముగా తెలుసుకుని ఉండక పోవడమే కాక నిన్న ప్రతిపక్ష నాయకుడు సభ దృష్టికి తెచ్చినప్పటికీ నేడు సభకు అసంపూర్ణమైన సమాధానంతో హాజరు కావడంపై సభాపతి శ్రీ రంగారెడ్డిలో అసహనం వ్యక్తం అయింది." ఇది చాలా దురదృష్టకరమైన విషయం" అని తీక్షణస్వరంతో శ్రీ రంగారెడి వ్యాఖ్యానించారు.

అంతకు ముందు మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు ఈ సంఘటనను గురించి తనకు అందిన నివేదికను సభకు వివరిస్తూ, సికింద్రాబాద్‌లో ఈ సంఘటన జరిగిన హోటల్‌కు పొరుగున ఉన్న 'మొగల్‌రాయ్' అనే పానశాలకు బొంబాయి నుంచి, దేశంలోని ఇతర ప్రాంతాల నుంచి "కాబరెట్" నృత్యం చేసే యువతులు వచ్చి ప్రదర్శనలు ఇస్తూ ఉంటారని అన్నారు. ఆదేవిధంగా శ్యామ్‌సుందర్ అనే వ్యక్తి భార్య ప్రియశ్రీ, కుమారి రోమా, కుమారి నీలం, సీత అనేవారు బొంబాయి నుంచి ఇక్కడికి తీసుకుని రాబడ్డారు. సామాన్యంగావారు రాత్రి 9 గంటల తర్వాత "కాబరెట్" నృత్యం ప్రదర్శనలు ఇస్తూ ఉంటారు. మంత్రి చేసిన ప్రకారం గత బుధవారం నాడు కొంతమంది నగర శాంతిభద్రతలశాఖ పోలీస్ అధికారులు "మాంటి

(మిగతా 4 వ పేజీలో)

సరస్సులో బస్సుపడి 26 మంది మృతి

సీయోల్, ఆగస్టు 1: ఇక్కడికి 80 కిలోమీటర్ల దూరంలో వున్న మన్‌చోన్‌నగరం సమీపంలోని ఒక సరస్సులోకి ఒక ప్రయాణికుల బస్సు పడిపోవడంతో 26 మంది మరణించినట్టు పోలీసు కార్యాలయానికి వర్తమానం వచ్చింది.

బస్సు పడిపోయిన మూడుగంటలకు 15 తువాలతో వున్న బస్సును పోలీసులు సరస్సు నుంచి బయటకి తీశారు. ఆ తర్వాత నాలుగు శవాలను గాలించి పట్టుకున్నారు. 13 మంది ప్రయాణీకులు బస్సునుంచి ఎలాగో బయటపడి తప్పించుకున్నారు. కాని అందులో ఒకరు మరణించారు.

సెలవురోజున విహారయాత్రగా ఈ బస్సు పైన ఈ ప్రయాణీకులు సరస్సు ఒడ్డున వున్న ఒక విహార కేంద్రానికి వెడుతూ వుండగా ఈ ప్రమాదం సంభవించింది.

మంచినీటి కుళాయిల వద్దకు రాకుండా హరిజనులపై ఆంక్ష

గుజరాత్‌లో 16 గ్రామ పంచాయతీల దుశ్చర్య: గ్రామాలు నిలిపివేస్తూ ప్రభుత్వం శిక్ష

గాంధీనగర్, ఆగస్టు 1: బజార్లలో ఏర్పాటు చేయబడిన కుళాయిల వద్ద మంచి నీరు తెచ్చుకోడానికి హరిజనులకు అనుమతి ఇవ్వనందుకుగాను గుజరాత్‌లోని 16 గ్రామ పంచాయితీలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం గ్రాంటులు నిలిపి వేసింది.

రాష్ట్రశాసన సభలో శ్రీ మనుభాయిపాల్కివాలా (కాం) అడిగిన ప్రశ్నకు సంబంధించి రాజ్యశాఖమంత్రి శ్రీ రతూభాయ్‌అదాని సమాధానమిస్తూ పై విషయాన్ని తెలియజేశారు.

కుళాయిల వద్ద మంచినీరు తెచ్చుకొనడానికి హరిజనులకు ఏలాంటి ఆటంకాలు కలిగించరాదని పంచాయితీలకు అనేక సార్లు ప్రభుత్వం తాఖీదులు పంపినదని ఈ తాఖీదులు ఇచ్చినంతగా అమలు జరుపాలని కూడా 1971 డిసెంబరులో జరిగి ఆదేశ బు పంపినట్టు మంత్రి పేర్కొన్నారు.

ఆనకట్ట రక్షణ కోసం ఆదివాసి యువతి బలి

భోపాల్, ఆగస్టు 1: మధ్యప్రదేశ్‌లో సరగుజా జిల్లాలోని బారా అనే గ్రామంలో గత నెలలో వరదలి ఇచ్చి నట్టు తెలుస్తున్నది.

కొత్తగా నిర్మించబడిన ఒక ఆనకట్ట భద్రతకోసం గ్రామస్థులు ఈ పేరానికి పాల్పడినారని నేడు రాష్ట్ర విధానసభలో ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథి ఒక సభ్యుని సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ చెప్పారు.

వర్షాలు ప్రారంభం కావడంవల్ల వరదనీటికి ఆనకట్ట కొట్టుకుపోతుందేమోనని గ్రామస్థులు భావించి, అంధ విశ్వాసం ఫలితంగా 22 సంవత్సరాల వయస్సుగల ఒక ఆదివాసి యువతిని ఆనకట్ట రక్షణకోసం బలి యిచ్చారని ఆయన తెలిపారు.

ఓమ్
హోమము చేయుట ఎందులకు?

పురాణ కాలములో ఋషులు అరణ్యవాస మేర్పరచుకొని యజ్ఞయాగములను సాక్షాత్కరించుకొనేవారు. అరణ్యములలో దొరుకు మిశ్రమధూపాన్ని వోషధులు ఆ హోమములో వుంచెడివారు. హోమముండి వెలువడే సుగంధములు భగవంతునికి ప్రీతిపాత్రమయ్యేవి.

అంబికా దర్బార్‌బత్తి వివిధ రకములయిన సుగంధపూరిత వోషధులు జతిసంయోగ క్రమములేకయే మీ రెప్పటు ఉన్నను భగవత్ ప్రార్థన సమయములో అంబికా దర్బార్‌బత్తి ద్వారా భగవంతునికి మలయ సుగంధపూరిత వోషధీకృత పరిమళములు సమర్పించుట జరుగును.

అంబికా దర్బార్ బత్తి తయారు చేయువారు
అంబికా కెమికల్ ప్రొడక్ట్స్ (రిజి. లిమిటెడ్)
పవరుపేట - ఏలూరు

మెడికల్ ఎంట్రన్స్‌కు శిక్షణ
కొత్త సెక్షన్లు ఆగస్టు 12 నుండి: బాలికలకు గూడా హాస్టలు గలదు
గత సం॥ము 133కి 43మంది & 14గురు గర్ల్స్ ఎన్నికయి
B Sc. కి ఎంట్రన్సు శిక్షణ ఆగస్టు 1 నుండి పేరే
ఇంటరు 10వ క్లాసు, మెట్రిక్‌లలో కొంతసేపిను గూడా
శాంతా కాలేజి గుంటూరు—2, Phone 21522 | బాబ్ గ ఆఫీసు.

హోలీ ఏమోయిల్ స్టోర్స్ గోదావరి నదిపై తెలుగులో మర్యాదంతమైన పోస్టల్ ట్యూషన్ ఇవ్వబడును.
ప్రిన్సిపాల్ మహిళలకు మాకు వ్రాయండి.
ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపాత్స్,
27—1—24, విజయ్ రోడ్,
మచ్చులు పేట, విజయవాడ—2.

అమ్మకము

ఉపయోగించిన 1969 మోడలు డాడ్జ్ 178" వీల్ బేస్ రాకెట్ లారీ AD 2615 మంచికండిషనులోగలదిఅమ్మబడును లారీని విజయవాడ మోటార్ స్టాండ్ (పర్మిషను) సిటుమీద, విజయవాడవద్ద తనిఖీ చేసుకొనవచ్చును. ఆసక్తిగల సంస్థలవారు తగిన ధరకు ఈ క్రింది అడ్రసుకు సంప్రదించగలరు.
మెస్సర్స్ సింప్సన్ & జనరల్ ఫైనాన్స్ కం. లిమి., 202 / 203, మౌంట్ రోడ్, మద్రాసు—2.

వ్యాపారము

మా నిట్టి మేలురకం షర్టింగులు మరియు సూటింగులకు మీ వినియోగాలలో ఆర్డర్లు పంపి వెంకు రు. 500 కేక అంకు పైన సంపాదించండి. వివరాలకు వ్రాయండి.
Saroj Textile Mills, Ludhiana.

సి. పి. డబ్ల్యు. డి, మద్రాసు

మద్రాసు, ఆడిషనల్ సి ఆర్ పి పోర్స్ కాంపౌండ్‌నందు నివాస భవనములు (నం.హెడ్ 198 నెం. కెటగిరి II క్వార్టర్లలో ఇంటర్నల్ ఎలెక్ట్రికల్ వర్కులేమన్స్) నిర్మాణము కొరకు వారు ప్రచురించు తరువాత టెండర్లు 31—8—72వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఇ) సెంట్రల్ ఎలెక్ట్రికల్ డివిజన్ 35, వాడ్డెల్ రోడ్, మద్రాసు—6. వారు కోరుతున్నారు. అంచనా విలువ రు. 96070
టెండరుదారులు రుసుము రు. 10 చెల్లించి 19—8—72 వరకు సంపాదించగలరు. ఇతరవివరములకు 21.8.72 వరకు ఇంజినీయర్ (క్రిడ్ జర్నల్ చూడగలరు. టిఎస్. 635(695)72

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

కాలేజ్ ఆఫీసు, దిల్‌కుషా, హైదరాబాద్-4.

నోటిఫికేషన్ నెం. 5/ తేది 31-7-1972

తేది 5 జూలై 1972వ జారీ చేసిన ప్రకటన నెం. 2 / 72 మరి సవరిస్తూ యిందు మూలముగా ప్రకటించుచు దేనికనగా ఎం. ఎస్‌సి. (అగ్రికల్చర్) కోర్సులో, తిరుపతి, బాపట్లలో గల వ్యవసాయ కళాశాలలో ప్రవేశమునుగూర్చి అభ్యర్థులుండి దరఖాస్తులు స్వీకరించు ఆఖరు తేది 17—8—1972 వరకు పొడిగించబడినది.

జి. వెంకటరత్నం,
రిజిస్ట్రార్.
హైదరాబాద్—4.

గూడూరు గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

క్రిష్ణాజిల్లా జిందరు తాలూకా గూడూరు గ్రామపంచాయితీకి పంబంధించిన ఈ దిగువ పనులు నిర్వహించుటకు ఈ దిగువ పంతకము చేసినవారిచే 16—8—72వ తేది బుధవారం మధ్యాహ్నం 3—00 గంటల వరకు పంచాయితీ కార్యాలయములో రిజిస్టరు కంట్రాక్టర్ల వద్ద నుండి సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు 3—30 గంటలకు హాజరు కాబడిన కంట్రాక్టర్ల సమక్షములో తెరువబడును. టెండరు షరతులు, ఇతర వివరములు ఆఫీసు పనివేళ కాలములో తెలుసుకోవచ్చును. టెండరు సెట్టుల రు. 1 చెల్లించి ఆఫీసులో పొందవచ్చును.

నం.	పని వివరము	ఎస్టిమేటు	ధరావతు
1.	హైస్కూలు బజారుకు మెటలు రోడ్డు వేయుట.	రు. 5000	రు. 250
2.	ఐందిల దొడ్డి రోడు వేయుట.	3100	రు. 155

(సం.) కె. వి. సూర్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

టెండరు నోటీసు

ముద్రణ పనులకు అవసరమైన తెల్ల కాగితమును సరఫరా చేయుటకు పిలువబడిన టెండర్లు పర్చేస్ ఆఫీసర్ (జనరల్) ఎ. పి. ఎస్. ఆర్. టి. సి., ముషీరాబాద్, హైదరాబాద్—20 వారికి ఈ క్రింద తెలియజేసిన తేదీ వరకు అందచేయుట పంపవచ్చును.

వివరము	యూనిట్	సుమారు పరిమాణం	ముగింపు తేది
ముద్రణకుగాను తెల్ల కాగితము (20" × 23")51 సెం. మీ × 58.65 సెం.మీ. (8 కేజీలు)	రీములు	10000	24—8—72

పూర్తి వివరములతో కూడిన బ్లాంక్ టెండరు ఫారములను రు. 5—00 (అయిదు రూపాయలు మాత్రం) వంతున లోపముగా లేక మని ఆర్డరు ద్వారా చెల్లించి పర్చేస్ ఆఫీసర్ (జనరల్) వారినుండి పొందవచ్చును. టెండర్లు రు. 2000 లను ధరావతు క్రింద డిపాజిటు చేయవలెను. ఈ డబ్బు దరిమిలా తిరిగి ఇవ్వబడుతుంది. ధరావతు మొత్తమును లోపముగా లేక చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఎ పి ఎస్ ఆర్ టి సి, ముషీరాబాద్, హైదరాబాద్—20 వారి పేరున డ్రా చేయబడిన డిమాండు డ్రాఫ్టు ద్వారా టెండరుకు జతపర్చి పంపవలెను. ఆ విధంగా ధరావతు చెల్లించని టెండర్లు పరిశీలించబడవు.

పైన చివరి కాలంలో తెలిపిన టెండర్లు స్వీకరించు గడువు తేదీన మ. 1 గంట వరకు స్వీకరించి అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు తెరువబడును. టెండర్లు జేబ్లు వారి ప్రతినిధులు ఆ సమయమునకు హాజరు కావచ్చును.

ముషీరాబాద్
హైదరాబాద్—20 } జనరల్ మేనేజరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెక్నికల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు

నోటిఫికేషన్

1972—73 సంవత్సరమునందు ఈ క్రింద వివరించిన కోర్సులకు ప్రవేశము పొందుటకు దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేదీని 16—8—1972 వరకు పొడిగించబడినదని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

క్ర.సం.	ఇన్‌స్టిట్యూషన్ యొక్క పేరు	కోర్సులయొక్క పేరు
1.	కొత్తగూడెము నందలి గవర్నమెంట్ పైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో మరియు తెలంగాణా ప్రాంతము నందలి గవర్నమెంటు పాలిటెక్నిక్కులలో కన్నూంటికి.	కొత్తగూడెం, గవర్నమెంటు పైనింగ ఇన్‌స్టిట్యూటు నందలి డిప్లొమా కోర్సు మరియు ఇండో — యు.ఎస్.ఎస్.ఆర్. క్రెడిట్ అగ్రిమెంటు ప్రకార గవర్నమెంటు పాలిటెక్నిక్, హైదరాబాద్ నందుగల మాడల్ డిప్లొమా కోర్సులతో మరియు ప్రతి పాలిటెక్నిక్‌నందు కోరింపబడు ఐదు అన్ని కోర్సులు.
2.	గవర్నమెంట్ ఒకేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ మానుపర్తి (వరంగల్ జిల్లా) మరియు హైదరాబాద్.	ఈ సంస్థలందు కోరింపబడు కోర్సు మెట్రిక్ కోర్సులు
3.	ఆటోమొబైల్ పైనింగ్ (లెయిలింగ్ కాలేజి, సికిందరాబాద్.	

హైదర్‌గూడ, హైదరాబాద్. } డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్.

వరంగల్లు సాంకేతిక విశ్వవిద్యాలయం

శాసనసభలో చర్చ

హైదరాబాదు, ఆగస్టు 1 : వరంగల్లులో నెలకొల్పే జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం బిల్లుపై చర్చలో శ్రీ పి. శ్రీకృష్ణ పాల్గొంటూ ఈ విశ్వవిద్యాలయంలో ఉభయ సభలకు ఎక్కువ ప్రాతినిధ్యం యివ్వాలని సూచిస్తూ బిల్లు తీసుకువచ్చి వందలకు హర్షము వ్యక్తపరచారు.

శ్రీ పి. అప్పన్నదొర (కాం) భవిష్యత్తులో అవసరాలు దృష్టిలో పెట్టుకొని విశ్వవిద్యాలయానికి ఎక్కువ విధులు నేర్పాలుబుదిగా అన్నారు. శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఎన్. డి. ఎన్.) మాట్లాడుతూ ప్రకారంపంతులు గారి తపఃఫలంత్యత్సవ పండర్భంగా ఈ విశ్వవిద్యాలయానికి ఆయన పేరు పెట్టి ఉంటే సముచితంగా ఉండేదన్నారు. పాలిటెక్నిక్‌ను కూడా ఈ విశ్వవిద్యాలయం క్రిందకు తీసుకురావాలని అందులో ఉద్యోగాలు ఆంధ్ర తెలంగాణాలకు 2:1దామాషాలో ఇవ్వాలని ఆయన కోరారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ బిల్లును సమర్థించారు.

శ్రీ పి. వి. కె. రావు (ఇం) ఉద్యోగాలు మేనకోవడానికే ఈ బిల్లు పెడుతున్నారని, విశ్వవిద్యాలయం ఏర్పాటును తొందరపాటు అనవసరమన్నారు.

శ్రీ వంకా సత్యనారాయణ (కం) అభ్యుదయపథంలో ఈ బిల్లు మరొక మందడుగు అని అభివర్ణించారు. విశ్వవిద్యాలయానికి ధనాభావ పరిస్థితి ఏర్పడకుండా చూడాలని అన్నారు.

మంత్రి శ్రీ మదనమోహన్ శాసనసభలో చర్చకు సమాధానమిస్తూ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ వరంగల్ ఇంజినీరింగ్ కళాశాలకు తంకుస్థాపన చేసినందువల్ల, సాంకేతిక విద్య పట్ల ఆయనకు గల ఆసక్తిని పురస్కరించుకొని, ఆయన పేరు పెట్టడము జరిగిందని శ్రీ ప్రకాశంపంతులుగారి పట్ల గౌరవభావము ఉందని అన్నారు. పారిశ్రామిక సాంకేతిక రంగాలలో అభివృద్ధికి ఈ విశ్వవిద్యాలయం దోహదం చేయగలదన్నారు.

అనంతరం ఈ బిల్లును ప్రాంతీయ సంఘానికి వివేదించడానికి సభవారు అనుమతి యిచ్చారు.

పంజాబ్‌లో విద్యుత్ వాడకంలో కోత

చండీఘర్, ఆగస్టు 1 : రాష్ట్రంలో విద్యుత్ వినియోగంలో 30 శాతం కోతను పంజాబ్ ప్రభుత్వం విధించింది. మూడు నెలలు ఈ ఉత్తర్వు అమలులో ఉంటుంది.

మిలిటరీ ఇంజినీర్ సర్వీసెస్

ఆల్వాయ్ వద్ద ఎస్ ఎ డి కొరకు అవసరమైన సాంకేతిక పనులు, తత్సంబంధమైన ఉపసేవలకు ఏర్పాటుకు టెండర్లు జారీచేయుటకై చీఫ్ ఇంజినీర్, సదర్న్ జోన్, పోర్ట్ మెంట్ జాన్జి, మద్రాసు—9 వారు దరఖాస్తులు కోరుచున్నారు. అంచనా విలువ రు. 21.60 లక్షలు.
davp. 683(475)72

ఏజెంట్లు కావలెను

ఈ క్రింద పూర్తిలో ఆంధ్రపత్రిక దినపత్రిక, మనిత వార పత్రిక సమరియు భారతి మాస వారి పత్రిక బాధ్యతల్ని చిత్రకుటుంబాలకు మ్యూస్ టెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
ద్వారపూడి —	తూర్పుగోదావరి
కడియం —	,,
నేల్లూరు —	పశ్చిమగోదావరి
ఉండి —	,,

మేనేజరు, ఆంధ్రపత్రిక.

విద్యావిషయం

పల్లూరు బసవయ్య మెమోరియల్ ధర్మసంస్థ మమతటలంక, విజయవాడ—6.

పై సంస్థవారిచే నడుపబడు బాలికలయందు ఈ సంవత్సరమునుండి ఈ క్రింది తరగతులకు ప్రవేశ ధరఖాస్తులు కోరబడుచున్నవి.
1. ఇంటర్‌మీడియట్:—
ఎ. మేథమేటిక్సు & ఫిజికల్ సైన్సులు
బి. బైలాజికల్ సైన్సులు & ఫిజికల్ సైన్సులు
సి. ఎకనమిక్స్, హిస్టరీ & సివిక్సు.
డి. ఎకనమిక్స్, కామర్సు & సివిక్సు.

ప్రాస్పెక్టసు మరియు ధరఖాస్తు ఫారములు సెక్రటరీనుండి రు. 3 లు ఎం.ఒ. ద్వారాగాని, లొళ్ళముగాగాని చెల్లించి 10—8—1972 లోపల పొందవలెను. ధరఖాస్తులు చేయుటకు ఆఖరు తేదీ 13—8—1972.

పల్లూరు వెంకటసుబ్బారావు, సెక్రటరీ.

28 ఎం ఎల్ రాజస్థాన్ స్టేట్ లాటరీస్
రోజువారీ డ్రా ఫలితములు
డ్రా తేది: 30—7—1972
2 బహుమతులు ప్రత్యేక బహుమతులు రు. 1000/—ఒక్కొక్కటి
D 099375 A 052987
మొదటి బహుమతి రు. 1000/—
A 283941
3 బహుమతులు రు. 500/— ఒక్కొక్కటి
B 282942 C 347001 D 261048
వారపు ప్రత్యేక బహుమతులు మిగిలిన, ఇతర సీరీస్‌లోగల ఇట్టి నెంబర్లకు ఒకటికి రు. 50 వంతున 12 కన్సోలేషన్ ప్రైజులు గలవు.
డైరెక్టర్, స్టాల్ సేలింగ్స్ & స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

ప్రభుత్వనిర్లక్ష్యంవల్లనే పోరంకివద్ద బల్లకట్టు ప్రమాదం జరిగింది

శాసనసభలో విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1 : ఈ నెల 27వ తేదీన విజయవాడ సమీపంలో పోరంకి వద్ద జరిగిన బల్లకట్టు మునక ప్రమాదంలో యింతవరకు నలభైమంది మృతదేహాలు కనుగొనబడినవి. మిగిలిన వాటి కోసం గాలింపు జరుగుతోందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న శాసన సభలో తెలియజేశారు.

ఎన్. డి. ఎన్. నాయకుడు శ్రీ పల్లపు రెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రశ్నోత్తరాలతరువాత సభాకార్యక్రమాల 341వ నిబంధన క్రింద ఈ ప్రమాదం గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు ఒక ప్రకటన చేస్తూ బల్లకట్టు మునక ప్రమాదం గురించి మేజిస్ట్రేటు స్థాయితో విచారణకు కృష్ణాజిల్లా కలెక్టరు ఉత్తర్వు చేశారని తెలిపారు.

బల్లకట్టు 20 మందికి తీసుకువెళ్ళే శక్తికలిగి ఉందని దానిపై 30 నుండి 35 మంది వెళ్లినట్లు, 20 బస్తాల జొన్నలు కూడా వేసినట్లు మహాచారం అందిందని అయన వివరించారు. వృద్ధులు కుటుంబాలకు పెద్దవారికి వెయ్యిరూపాయలు వంతున, పిల్లలకు 500 రూపాయల వంతున పరిహారం చెల్లించబడినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

అంతకుముందు శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యంవల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. బల్లకట్టుపై 50 మంది వరకు వున్నట్లు 23 మంది మరణించినట్లు, పత్రికలలో వచ్చిన వార్తలు తెలుపుతున్నాయని శ్రీ శ్రీనివాసులురెడ్డి వివరించారు.

బల్లకట్టు జ్ఞాపకపడి పిలుపులోపికి పోతున్నదని యిటువంటి బల్లకట్టు, వాలా చోట్ల వున్నాయనీ అది వలి చేయటానికి ప్రభుత్వం అనుమతించుటంవల్ల ఈ ప్రమాదం వాటిల్లిందని శ్రీ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వం వలి అయిన పక్షాలు తీసుకుంటే ఈ ప్రమాదం నివారింపబడివుండేదని అయన అన్నారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ బల్లకట్టుపై వున్న 35 మందిలో 15 మంది ఈదుకువచ్చి ఒడ్డుచేరాలనీ అయిన గురించి ఇతరులు రక్షించారని చెప్పారు. వృద్ధులేగాక వెళికి తీయటానికి అన్ని చర్యలు తీసుకున్నట్లు, అయన వివరించారు.

ఈ విషయమై 341 వ నిబంధన క్రింద ముఖ్యమంత్రి ప్రకటన చేయడానికి ముందు ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి.వి.కె. రావు తాను ఈ విషయమై వాయిదా తీర్మానం ప్రవేశపెట్టు సంపాదించారు. దానిని చర్చకు తీసుకోకుండా 341 నిబంధన క్రింద తీసుకురావడం భావ్యంకాదని అయన అన్నారు.

పి. వి. కె. రావు వాకౌట్

ఎంతో విషాదకర సంఘటన జరిగినప్పుడు అందుపై సభ్యుల అభిప్రాయాలు వ్యక్తం చేయటానికి వాయిదా తీర్మానం పంపించటానికి అనుమతి యివ్వాలన్నారు. వాయిదా తీర్మానానికి సభాపతి అనుమతించకపోయి వందకు నిరసనగా శ్రీ పి. వి. కె. రావు సభ నుండి నిష్క్రమించారు.

సిమ్లాఒప్పందానికిహుందాగాఆమోదం

లోక్‌సభలో ప్రధాని శ్రీమతి గాంధి విజ్ఞప్తి

అనుకున్న ప్రకారం జరగకపోతే పరిస్థితిని ఎదుర్కొనటానికి సన్నద్ధంగా వున్నట్లు స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : సిమ్లా ఒప్పందాన్ని అందరూ హుందాగా సమర్థించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న విజ్ఞప్తి చేశారు. అనుకున్న ప్రకారం జరుగక పోతే పరిస్థితిని ఎదుర్కొనటానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని ప్రధాని లోక్‌సభకు హామీ యిచ్చారు.

లోక్‌సభ తీతాకాల సమావేశంలో నిన్న మొదటి రోజునే సిమ్లా ఒప్పందంపై సభలో చర్చ ప్రారంభమైంది. సిమ్లా ఒప్పందాన్ని సభలోనూ బయటకూడా జనసంఘ్ తీవ్రంగా ప్రతిఘటించింది.

జనసంఘం ప్రధాని నిశితంగా విమర్శిస్తూ, ఆ పార్టీ అత్మ విశ్వాసలేమితో బాధపడుతున్నదనీ, ప్రజలలో జనసంఘానికి విశ్వాసం లేదనీ అన్నారు. ఈ దేశానికి యీ ప్రభుత్వానికి తమ అభ్యర్థనలు చక్కగా తెలుసు. ఏమి చేయాలో స్పష్టంగా తెలుసు అని ప్రధాని అన్నారు.

శాంతిసాధనలోనే భారత — పాకిస్తాన్‌ల శ్రేయస్సు యిమిడి ఉన్నది. ద్వేషం, వివాదాల మార్గం నుండి తమదేశాన్ని మరలించడానికి పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో మనస్ఫూర్తిగా ప్రయత్నం చేస్తున్నారు. శాంతిస్థాపన కోసం అయన గట్టిగా ప్రయత్నం చేస్తున్నారు అని శ్రీమతిగాంధి పేర్కొన్నారు. శ్రీ భుట్టో కృషిని బలపర్చటం భారత్‌కు శ్రేయస్కరం అని కూడ అవిడ ప్రకటించారు.

సిమ్లా ఒప్పందం ద్వారా భారత శ్రేయస్సును విస్మరించుటమే అయిందని జనసంఘ్ నాయకుడు శ్రీ బాజ్‌పేయీ చేసిన విమర్శకు ప్రధాని, అంతకుముందు ప్రసంగించిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు కూడా తమ తమ ప్రసంగాలలో ప్రస్తావించారు.

పాకిస్తాన్ జాతీయ శాసన సభలో శ్రీ భుట్టోచేసిన ప్రసంగం దృష్ట్యా సిమ్లా ఒప్పందం గురించి పునరాలోచన జరగాలని శ్రీ వాజ్‌పేయీ గట్టిగా కోరారు. సిమ్లా ఒప్పందాన్ని ప్రజాభిప్రాయం సేకరణ జరగాలని కూడా అయన అన్నారు.

అంతకుముందు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ చర్చను ప్రారంభిస్తూ సుస్థిర శాంతికి పాకిస్తాన్ అంగీకరించిన తరువాత జమ్ముకాశ్మీర్‌లో 1971 డిశంబరు 17 నాటి శ్రేణిని గౌరవించటానికి పాకిస్తాన్ అంగీకరించిన తరువాతనే చీనా ఉపసంహరణకు భారత్ అంగీకరించిందని తెలియ జేశారు.

సిమ్లాలో చర్చలు జరుగు తున్న సమయంలో సోవియట్ యూనియన్‌తో భారత ప్రభుత్వం చర్చలు జరుపలేదని తమ ప్రసంగంలో శ్రీమతిగాంధి అన్నారు. భారత్‌కు సలహాలు యివ్వాలని ఏ విదేశమూ ప్రయత్నం చేయలేదని అవిడ స్పష్టం చేశారు.

అంత జనసంఘ్ సభ్యులు కొందరు వేటి సిమ్లా, మాస్కో మధ్య టెలిమెనిక్ సంభాషణ జరుగ లేదా అని అడిగారు.

జనసంఘ్ పార్టీవారు యిలా చెబితేనే సంభాషణలు వింటున్నారని అందరు తెలియదని ప్రధాని అన్నారు. సిమ్లా ఒప్పందం గురించి తాము గొప్పగా చెప్పడం లేదని, యిది ఒక మంచి ప్రారంభమనిమాటకే తాము చెబుతున్నామని శ్రీమతి గాంధి అన్నారు.

భారత, పాకిస్తాన్ దేశాలు పరస్పరం వివాదాలు సమసేలా సందర్భాలు ఒప్పందాలు కుదిరినప్పటికీ ప్రయోజనం లేదని తాము శ్రీ భుట్టోకు చెప్పినట్లు కూడా ప్రధాని అన్నారు.

—:o:—

రు. 65 కోట్లతో 94వేల ఎకరాల సేకరణ

రాష్ట్ర గృహ నిర్మాణ పథకం కేంద్రం ఆమోదానికి సమర్పణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : బ్లాకులవారీగా గ్రామీణ గృహ నిర్మాణ పథకాలను వివరాలతో సహా పంపవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని కేంద్రం కోరినట్లు కేంద్ర గృహ నిర్మాణ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నిన్న లోక్‌సభలో పేర్కొన్నారు. 65 కోట్ల రూపాయల ఖర్చుతో 94 వేల ఎకరాల భూమిని సేకరించి, గ్రామాలలో భూములు లేనివారికి గృహాలను నిర్మించే పథకాలను రాష్ట్రప్రభుత్వం కోరిందని వంతింది. ఈ పథకాల వలన 65 లక్షల కుటుంబాలకు నివాసాలు సమకూరుతాయని అయన తెలిపారు.

హోటల్ నర్తకిపై నల్గురు పోలీసు అధికార్ల అత్యాచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1 : గత బుధవారం ఒక హోటల్‌లో నృత్యం చేస్తూ వుండిన ఒక యువతి వెనుక గదిలోకి బట్టలు మార్చుకోడానికి వెళ్ళగా నల్గురు శాంతిభద్రతలు రక్షించే అధికారులు కాపలా వాడిని కొట్టి ఆమెపై అత్యాచారం చేసిన సంఘటన గురించి ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నిన్న శాసన సభలో ప్రస్తావించారు. దీనిని గురించి వివరాలు నేడు తెలుపుతామని పోలీసుశాఖ మంత్రి శ్రీ కృష్ణమూర్తి వాయిదు చెప్పారు.

శ్రీ శ్రీకృష్ణ మాట్లాడుతూ అయిదు రోజులు అయినప్పటికీ యింతవరకు ఈ సంఘటన బయటకు రాకపోవడం శోచనీయం అని అన్నారు. నాట్యం చేసే యువతి గదిలోకి వెళ్ళినప్పుడు పెద్ద సంగీత వాద్యాలు వాద్యబృందం వారు కొనసాగించారని, తోడల గదిలో జరిగిన అత్యాచారం ఎవరికీ ముందు తెలియలేదని అయన అన్నారు. అవిడ రంగస్థలం మీదకు రావలసిన సమయం వచ్చే టప్పటికి రాకపోగా మేనేజర్ లోపలికి వెళ్ళి చూడగా అవిడ అపస్మారక స్థితిలో వున్నదని అతను హోటల్ యజమానికి తెలియజేశారు అని చెప్పారు. ప్రత్యేక పోలీసుదళం రప్పించగా ఆ నలుగురు పోలీసులు శాంతిభద్రతల రక్షణ అధికారులను ప్రత్యేకదళం వారు పట్టుకు పోయారని, ఈ విషయమై మంత్రి ఒక ప్రకటన చేయాలని క్రిష్ణ కోరారు.

కేంద్ర ఉద్యోగులతో సమానంగా ఇంటి అద్దె, నగర భత్యాలు

ఎన్. జి. వో.ల విజ్ఞప్తి: రాష్ట్ర ప్రభుత్వం పరిశీలన : అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1 : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఇంటి అద్దె, నగర భత్యాలు చెల్లించాలని ఎన్. జి. వో.లు చెబుతున్న కోర్కెలు ప్రభుత్వం పరిశీలనలో వున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న శాసన సభలో చెప్పారు.

శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి (ఎన్. డి. ఎన్) ప్రభృతులు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ ఇంటిభత్యం, నగర భత్యం గురించి మూడు ఉద్యోగ సంఘాల విజ్ఞప్తులు ప్రభుత్వానికి అందాయని, అవి పరిశీలనలో వున్నాయని తెలిపారు. ఆర్థిక క్లిష్ట పరిస్థితి దృష్ట్యా ఎన్. జి. వో.ల ప్రతిపాదనలు మాత్ర ప్రాయంగా అంగీకరించడం జరుగుతుందని అన్నారు.

అంతకుముందు శ్రీ శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ఈ భత్యాలు పెంచడంవల్ల 50 లక్షల రూపాయలు మాత్రమే అదనంగా ఖర్చు అవుతుందని అన్నారు.

సంస్కృత మధ్యమ బాలమందిరం

విజయవాడలో ప్రారంభం

విజయవాడ, ఆగస్టు 1 : 'సంస్కృత మధ్యమ బాలమందిరం'కు నిన్న సాయంత్రం ఇప్పట శివ విద్యామందిరంలో డా. పిన్నమనేని వెంకటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. సంస్కృత విద్యావ్యాప్తికై ఈ విభాగాన్ని భారతీయ విద్యాపీఠంవారు ఏర్పాటు చేశారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన డా. వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ సంస్కృత విద్యా బోధన పసన బాలబాలికలలో క్రమశిక్షణ అభివృద్ధి చెందుతుందని, వారికి భారతీయ సంస్కృతి కరతలామలకం కాగలదని అన్నారు.

డా. వెంకటేశ్వరరావుకు, శ్రీ వరదాచార్యులు, శ్రీ విష్ణుభొట్ల రామకృష్ణ శాస్త్రిగారికి గురు సన్మానం జరిగింది. భారతీయ విద్యాపీఠం అధ్యక్షుడు శ్రీ నారాయణరావుగారికి పుష్పమాల వేశారు.

శ్రీ రామచంద్రరావు సభికులకు స్వాగతం చెప్పారు. భారతీయ విద్యాపీఠం కృషిని శ్రీ నేణుగోపాలాచార్యులు వివరించారు. సంస్కృత విద్యాబోధన చరిత్రను శ్రీ వరదాచార్యులు వివరించారు. శ్రీ రామకృష్ణ శాస్త్రి కూడా ప్రసంగించారు.

మంత్రి శ్రీ అనగాని భగవంతరావు అధ్యక్షత వహిస్తూ కుమారి హేమమాలిని ప్రసంగ ప్రఖ్యాతి పొందాలని ఆకాంక్షించారు. శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, ఈ సర్వకీమణిని ఆశీర్వదిస్తూ పద్యాలు చదివారు. శాతవాహన కళాశాల అధ్యక్షులు శ్రీ ప్రకాశరావు సన్మాన పత్రం చదివారు. కళాశాల రిప్రెజెంటేటివ్ శ్రీ జి. ఎస్. రామశాస్త్రి స్వాగతం పలికారు. ప్రదర్శనానంతరం శ్రీ వెంటి చినసత్యం బృందంలోని వారికి "మెమెంటోలు" బహూకరించబడ్డాయి.

సాంకేతిక విశ్వవిద్యాలయం బిల్లు

ప్రాంతీయ సంఘానికి వివేదించడానికి అసెంబ్లీ అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 31 : వరంగల్‌లో నెలకొల్పే జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం బిల్లును ప్రాంతీయ సంఘం పరిశీలనకు వివేదించడానికి రాష్ట్ర శాసనసభ నిన్న అనుమతించింది.

సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. మదనమోహన్ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని అయిదు ఇంజినీరింగ్ కళాశాలలు ఈ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉంటాయని మంత్రి వివరించారు. స్థానీయ జవహర్‌లాల్ నెహ్రూ వరంగల్ ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాలకు తంకుస్థాపన చేశారని పైగా సాంకేతిక విద్య పట్ల అయనకు గల మక్కువను పురస్కరించుకుని ఈ విశ్వవిద్యాలయాన్ని అయన పేరిట నామకరణం చేస్తున్నట్లు శ్రీ మదనమోహన్ తెలిపారు. సమాజం పురోగమిస్తున్నదని, ఇది పోటీ యుగమని, సాంకేతిక విద్యలో పోటీ పడడానికి ఈ విశ్వవిద్యాలయం దోహదం చేస్తుందని అయన అన్నారు. భారతదేశంలో సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రథమంగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడుతున్నదని అయన చెప్పారు.

—:o:—

డాకా, ఆగస్టు 1 : బంగ్లాదేశ్‌లో భారీ వర్షాలవల్ల వరదలుపొంగి సరదపేరు ప్రవహించగా రంగ పూర్‌జిల్లాలోని అయిదువేల చదరపు కిలోమీటర్ల ప్రాంతం మునిగిపోయింది.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు: ఉ. 7.05 మ. 12.30 సా. 7.05
ఆంగ్లంలో వార్తలు : ఉ.7.02. 8.10, 9.02 మ. 2.00 సా. 6.00 రా. 9.00.

గురువారం ఆగస్టు 3

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.04 కార్యక్రమ వివరణ 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పఠనీయం 7.45 లలితసంగీతం 8.20 విజయవాడవారి
మ. 11.45 పాటశాలలకు 12.05 వాద్యసంగీతం 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 చిత్రగీతి 1.30 ఎస్. ఎల్. ప్రవుల్ల
సా. 5.30 సితార్ 6.30 బాలవిహార్ 7.00 ఆనగ అగ్ర 7.15 ఇల్లూ—వాలి 7.30 మీరు కోరిన పాటలు 8.00 మెక్కు తిరిగి చూస్తే: 8.15 లలితసంగీతం 8.30 కుటుంబ సంక్షేమం 8.45 జానపదగేయాలు 9.30 రసమంజరి 10.00 ఎమ్. ఎల్. ప్రవుల్ల 10.30 ప్రసారమాప్తి

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7.05 లలితసంగీతం 7.20 ప్రవంగం 7.30 ఫిల్మ్‌గానే 8.10 చిత్రగీతి 8.20 పాశ్చాత్యసంగీతం 9.00 సితార్
మ. 2.00 ఫిల్మ్‌గానే 2.20 ఫిల్మ్‌గానే 2.50 సుగమసంగీత్
సా. 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రగీతి 6.40 ఫిల్మ్‌గానే 7.05 హిందూస్థానీ సంగీతం 7.20 భారత దర్శిని

వ్యవసాయ పరిశ్రమల సంస్థ నిర్వహణ తీరు పరిశీలన

పరిపాలనా సిబ్బంది కళాశాల నిపుణులను కోరినట్టు శాసనసభలో మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ పరిశ్రమల సంస్థ నిర్వహణ తీరును, ఇక్కడి పరిపాలనా సిబ్బంది కళాశాల నిపుణులు త్వరలో ప్రాథమిక పరిశీలన జరిపి, ఆ సంస్థకు సంబంధించిన పరిపాలన, విక్రయాలు, అకౌంటింగ్ వ్యవహారాలపై తమ అభిప్రాయం చెప్పడిస్తారు.

వ్యవసాయ పరిశ్రమల సంస్థ వ్యవహారాలు కూడా చూస్తున్న మంత్రి శ్రీ ఎం. మాణిక్ రావు నిన్న శాసనసభలో ఈ సంస్థ నిర్వహణ తీరుపై చర్చకు సమాధానమిస్తూ పై విషయం తెలియజేశారు.

ఈ సంస్థ ఎదుర్కొంటున్న ఇబ్బందులు, దీనికి పట్టుస్తున్న నష్టాన్ని గురించి మంత్రి వివరిస్తూ, ఈ వ్యవహారాలను చక్కబరచడానికి తాను ప్రయత్నిస్తున్నానన్నారు. సంస్థ నిర్వహణ తీరుపై ప్రాథమిక పరిశీలన జరపవలసిందిగా పరిపాలనా సిబ్బంది కళాశాలను తాను కోరానని, ఆ సంస్థ తాను ఎంత అద్దె మూలచేయాలి, దానియంత్రాంగం ఎలా నిర్వహించాలి, సాధారణ పరిపాలన ఏ విధంగా నిర్వహించాలి అన్న విషయమై పై కళాశాల నిపుణులు సిఫార్సు చేస్తారని ఆయన అన్నారు.

సంస్థ లాభార్జనపట్ల మెరుగుపరచవలసిన ఆవశ్యకతను శ్రీ మాణిక్‌రావు ప్రస్తావించారు. 8.5 కోట్ల రూపాయల మేరకు కేంద్రం నుంచి లభించే హామీయంతో కొన్ని ప్రాసెసింగ్ పరిశ్రమలను ఆ సంస్థ స్థాపించవచ్చునని, ప్రపంచ బ్యాంకునుంచి కూడా సహాయం కోరడం జరగవచ్చునని ఆయన సూచించారు.

వ్యవసాయ పరిశ్రమల, సంస్థ వ్యాపార పరంలో విస్తరించవలసి వున్నది కనుక బుల్ డోజర్లు అద్దెకు ఇచ్చినందుకు అది మూలం చేసే అద్దె తగ్గించడం సాధ్యంకాదని మంత్రి అన్నారు. 1969లో వ్యవసాయశాఖకు చెందిన ఇంజనీరింగ్ విభాగం ఈ సంస్థకు బదిలీ చేయబడినప్పటినుంచి దీనికి కాజలసిన దాని కంటే ఎక్కువ సిబ్బంది వున్న పరిస్థితి ఏర్పడిందని అచనంగావున్న 218 మంది సిబ్బందిని తిరిగి తీసుకోవలసిందిగా వ్యవసాయ శాఖకు ఈ సంస్థ వ్రాసినట్టుగా ఆయన అన్నారు.

చర్చ వందర్భంలో సభలోని అన్నివర్గాలకు చెందిన సభ్యులు వ్యవసాయపు పనులకోసం వినియోగించే బుల్డోజర్లు అద్దె రేటు తగ్గించాలని కోరారు. బుల్డోజర్లు అద్దె రేటు గంటకు 40 నుంచి 72 రూపాయలకు పెంచిన కారణంగా ఈ సంస్థకు చెందిన 225 బుల్డోజర్లలో చాలావరకు పనిచేయకుండా వుంటున్నవని వారన్నారు. ఈ సంస్థ నిర్వహణ తీరును పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించాలని కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎం. నారాయణరెడ్డి, శ్రీ కె. రామనాథం సూచించారు.

శ్రీ బి. ఎల్లారెడ్డి (వి. క.) చర్చను ప్రారంభిస్తూ పాలం దున్నడానికి బుల్డోజర్లు అద్దెకు తీసుకొనే విషయంలో రైతులకు సబ్సిడీ పునరుద్ధరించాలని కోరారు. బుల్డోజర్లకు అద్దె రేటు తగ్గిస్తే, వ్యవసాయ పారిశ్రామికాభివృద్ధి సంస్థ ఆదాయం మెరుగుపడగలదని ఆయన అన్నారు. ఈ సంస్థ బుల్డోజర్లకు అద్దెరేటు తగ్గించాలని, క్రిమి సంహారక మందులు చల్లడానికి రైతులకు పరికరాలు ఇవ్వాలని శ్రీ వై. వెంకటరావు (స్వ.టి.పి.ఎస్. ఫ్రంట్) కోరారు.

శ్రీ కె. రామనాథం (కాం) మాట్లాడుతూ ఈ సంస్థ వ్యవహారాలను గురించి విచారించి సక్రమ పద్ధతిలో పెట్టవలసిందో ఇది 'బానతం' కాగలదని అన్నారు. ఈ సంస్థ రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరించడం లేదని ఆయన అన్నారు. శ్రీ సి.వి.కె. రావు (ఇండి) మాట్లాడుతూ, ఈ సంస్థ అభ్యుదయ విధానాన్ని అమలుపరిచి, రైతుల ఆధునిక వ్యవసాయక పరికరాలను సమకూర్చుకొనడంలో తోడ్పడాలని కోరారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) మాట్లాడుతూ, బుల్డోజర్లకు పనులు చేస్తున్న అధిక అద్దెరేటును హేతుబద్ధం చేయాలని ఆ విధంగా రైతులు సంస్థ యంత్రాలు వినియోగించడం సంస్థకు ఆదాయం పెరగడానికి దోహదపడుతుందని అన్నారు.

ఈ సంస్థకు వస్తున్న నష్టాన్ని భర్తీ చేసుకొనేందుకు జబార్ (ట్రాక్టర్ల ధర 14 వేల నుంచి 23 వేల రూపాయలకు పెంచారని, దీనివల్ల ట్రాక్టర్లు అమ్మకం కాక, నందలాడిగా సంస్థ అవసరాలలో పడివున్నాయని ఆయన అన్నారు. వీటిలో మ్పై నూరుకు పెళ్ల పంపిన కొన్ని ట్రాక్టర్లను, అత్యవసరమైన విడిభాగాలు లేని కారణంగా, అక్కడి ప్రభుత్వ వ్యవసాయ పరిశ్రమల సంస్థ అంగీకరించలేదని ఆయన అన్నారు.

—:o:—

వరంగల్లు గ్రామ వర్తకునిపై దాడి

హైదరాబాదు, ఆగస్టు 1 : జస్టు లైట్కుగా పేర్కొనబడుతున్న దాదాపు 15 మంది ఈ నెల 29—30 రాత్రి నరంగల్లు జిల్లా పంచేడు గ్రామానికి చెందిన పదేనపల్లి శ్రీహరి అనే కిరాణా వర్తకుని గృహంపై దాడి చేసి, తుపాకి, కత్తి చూపి కుటుంబ సభ్యులను బెదిరించినట్టు, ఇంటిని దోచుకున్నట్టు, ఒక ఆమె నుంచి నగలు తీసుకున్నట్టు ఇక్కడికి చేరిన వర్తమానంవల్ల తెలుస్తున్నది. రు. 300 నగదు, కొన్ని వస్త్రాలు వగైరాలుకూడా తీసుకుపోయారట.

ఈ దాడి చేసినవారు కాకీ దుస్తులలో వున్నారట. వీరిని గురించి పోలీసుల గాలింపు ప్రారంభమైంది.

పట్టణ ఆస్తులపరిమితి చట్టం

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1 : పట్టణ ఆస్తులపైన, వ్యవసాయ భూములపైన పరిమితి విధించే చట్టాలు కేంద్ర ప్రభుత్వం ఆశించినట్టుగా ఈ ఏడాది ఆఖరులోగానే అన్ని ఇతర రాష్ట్రాలతోబాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెస్తుందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శాసన సభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వంగా సత్యనారాయణ (క.) శ్రీ ఎం. నారాయణ రెడ్డి (కాం.) శ్రీమతి జె. ఈశ్వరబాయ్ (రిపబ్లికన్) గార్లు ప్రశ్నలకు జవాబిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

పట్టణ ఆస్తుల పరిమితిపై రాష్ట్ర ప్రభుత్వము నియమించిన శ్రీ జి. పి. చౌదరి సంఘం ఇటీవలనే సమర్పించిన నివేదిక సారాంశాన్ని రేపు సభ్యులకు అందజేయగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి (క.) వేసిన ప్రశ్నకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీఖాన్‌సారీ సమాధానమిస్తూ ప్రభుత్వ వైద్య ఉద్యోగాలకు సంబంధించిన 138 ఖాళీలను భర్తీ చేయటం జరిగిందనీ అయితే నియమింపబడినవారు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లడానికి విముఖులు కావడం వలన పనికి చేరడం లేదని పేర్కొన్నారు. నియమింపబడిన 15 రోజులలోగా వారు పనిలో చేరవలసి ఉంటుందని నిబంధన విధించినా వారు ఖాతరు చేయడంలేదని ఆయన వివరించారు. ఇప్పుడు రాష్ట్రంలో 1200 నిరుద్యోగులయిన వైద్యులు ఉన్నారని ఆయన తెలియజేశారు.

—:o:—

రోజరీ కాన్వెంటు వ్యవహారం

ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 1: శాసనసభలో ఇటీవల అన్ని పక్షాల సభ్యుల విమర్శలకు గురి అయిన రోజరీ కాన్వెంటు ఇప్పుడు యథాతథంగా పని చేస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేటి ఉదయం ప్రకటించారు.

శాసనసభలో ప్రశ్నోత్తరాల అనంతరం ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేస్తూ కాన్వెంట్ ఉపాధ్యాయులను, నిర్వాహకులను విద్యాశాఖ కార్యదర్శి పిలిపించి మాట్లాడారని తెలిపారు. కాన్వెంట్‌లో ఏ విద్యార్థినికి తిలకం తొలగించడం జరుగలేదని జరగదని వారు స్పష్టం చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. పైగా కాన్వెంట్‌లో పని చేసే ఉపాధ్యాయినులు తిలకం పెట్టుకు పస్తారన్నారు. గాజుల విషయంలో పట్టుదల చూపబోమని వారు అంగీకరించి నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. కాన్వెంటును తెరుస్తామని వారు తెల్పినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇం) మాట్లాడుతూ ఆ కాన్వెంటు పట్ల ప్రభుత్వం నువ్విత దోరణిని అవలంబిస్తున్నదని విమర్శించారు. శ్రీ కాజ రామనాథం (కాం) పిల్లల తల్లిదండ్రులు పశ్చాత్తాప పడ్డారు కనక కాన్వెంట్ తెరుస్తామనడం సమంజసంగా లేదన్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ సభా మర్యాద గురించి ప్రస్తావించబోగా ఈ కాన్వెంట్ విషయంలో సభను ఇరికించవద్దని సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి ఈ వ్యవహారాన్ని అంతటిలో ముగించబోశారు.

శాసనమండలిలో జనసంఘ్ నాయకుడు

హైదరాబాద్, ఆగస్టు 1 : శాసన మండలిలో జనసంఘ వర్గం నాయకుడుగా శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఎన్నికైనట్లు శాసనమండలిలో అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి ప్రకటించారు.

ఈ పార్టీకి ఉప నాయకుడుగా శ్రీ జి. అచ్యుతరామరాజు కార్యదర్శి, ప్రధాన సచేతకగా వి. రామారావు ఎన్నికైనారు.



శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 64 వ జన్మదినోత్సవం సందర్భంలో, ఆయన నివాస గృహానికి వచ్చి అభినందనలు తెల్పిన మిత్రబృందం

భూముల వర్గీకరణ, కుటుంబ నిర్వచనంపై ప్రతిపక్షాల విమర్శ

(1 వ పేజీ తరువాయి)

బట్టి పరిహారం ఇస్తాము. ఏదో పరిహారం ఇచ్చిన చాళ్లము కావాలని తప్పు, మా వద్దకు వుండి ఇష్టడం కాదు.

చట్టాన్ని ఉల్లంఘించే వారిపై మాత్రం తీవ్ర చర్యలు తీసుకుంటాము. మిగులు భూమి పంచిణీ కార్యక్రమం డిసెంబరు 31 లోగా పూర్తి చేయాలని స్థిరసంకల్పంతో వున్నాము.

గ్రామాలనుండి పవులికమయిన ఫిర్యాట్లు వచ్చింది. అది రాష్ట్రప్రభుత్వానికి ఈ నెల 10 వ తేదీకి అందుతుంది. రెవిన్యూ అధికారులంతా ఈ పనిలో నిమగ్నమై వున్నారు. అధికార యంత్రాంగంపై పూర్తిగా ఆధారపడ దలుచుకోలేదు.

ఆగస్టు 20, 22 తేదీలకు ఈ బిల్లు జాయింట్ సెలక్ట్ కమిటీ ఆమోదం నుండి వచ్చాక రాష్ట్రపతి ఆమోదముద్రకు వెడుతుంది.

భూములపైవున్న అప్పుల చెల్లింపు విషయంలో బ్యాంకు ఋణాలకు ప్రాధాన్యత యివ్వబడుతోంది అనిముఖ్యమంత్రివివరించారు.

సవరణ ప్రతిపాదన

స్వతంత్ర తెలంగాణా ప్రజాసమితి సభ్యుడు శ్రీ బి. రత్నసభాపతి బిల్లుకు సవరణ ప్రతిపాదిస్తూ, ఈ బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు నివేదించాలని కోరారు. ఈ బిల్లువల్ల వ్యవసాయోత్పత్తి దెబ్బతింటుందని ఆయన అన్నారు. వ్యవసాయాన్ని పారిశ్రామికీకరణ చేయాలని, యాంత్రిక పద్ధతిపై వ్యవసాయం చేయడం ముఖ్యమని ఆయనఅన్నారు. ప్రస్తుతం 70 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి వున్నారని, వచ్చే పదేండ్ల లోపు ఇలా ఆధారపడేవారి సంఖ్యను 40 శాతానికి తగ్గగలదని, కావున ఆదోరణిలో భూసంస్కరణలు జరగాలని శ్రీ రత్నసభాపతి సూచించారు. కమతాల గరిష్ఠ పరిమితి నిర్ణయంలో ఏ ప్రాతిపదికను అనుసరించారో కచ్చితంగా తెలపాలని ఆయన కోరారు.

రైతులు అప్పులలో పుట్టి, అప్పులలో పెరిగి, అప్పులో మరణిస్తున్నారని, ఈ బిల్లు వారిని మరింతగా క్రుంగతీయగలదని ఆయన హెచ్చరించారు. రైతుల అప్పులకు పరిష్కారం చూపవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వంపైన కలదని ఆయన విమర్శించారు. నిరంకుశంగా, రాజకీయ దృష్టితో ఈ బిల్లు తీసుకు వస్తున్నారని ఆయన విమర్శించారు.

కమ్యూనిస్టువర్గం నాయకుడు శ్రీ వేముల పల్లి శ్రీ కృష్ణ బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ, 1931 లో కరాచి కాంగ్రెస్ భూసంస్కరణల తీర్మానం చేయగా ఈ బిల్లు తీసుకురావడానికి కాంగ్రెస్ పార్టీకి స్వాతంత్ర్యం వచ్చాక 25 ఏండ్లు పట్టిందన్నారు.

బిల్లును ఆయన సమర్థిస్తూ, గ్రామీణ ప్రాంతాలలో రుణాలపాలు అయినవారు సామాన్య రైతాంగం కాని, భూస్వాములు కారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సూటిగా 75 మంది 5 ఎకరాలలోపు భూమి కలవారని, రాష్ట్రంలో 75 లక్షల కుటుంబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఇందులో 21 లక్షల కుటుంబాల వారు భూమి లేని వారని ఆయన చెప్పారు.

మినహాయింపులు ఇవ్వడంలో ప్రభుత్వం జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సామాజిక న్యాయంకోసం భూమి పరిమితిని విధించాలని కోరుతున్నామన్నారు.

బావులకింద భూములను మెట్టగా పరిగణిస్తున్నారని కాని అవి మాగాణికంటే మంచి భూములని శ్రీ శ్రీకృష్ణ వాదించారు. మినహాయింపుల మూలంగా 16, 17 లక్షల ఎకరాల భూమి రావలసింది రాకుండా పోయే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు. అందువల్ల ప్రజల ఆశలు నిరాశలవుతాయని ఆయన చెప్పారు.

1971 నుండి సంస్కరణలు అమలు చేయాలని ఆయన కోరారు. ట్రిబ్యునల్ వల్ల అసలు ప్రయత్నమే వీరు కారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భూసంస్కరణల పట్ల పరి పూర్ణమైన విశ్వాసం గల వారినే ట్రిబ్యునల్ అధికారులుగా నియమించాలని శ్రీ శ్రీకృష్ణ సూచించారు. తప్పుడు సమాచారం ఇచ్చే భూస్వాములకు జైలు శిక్షలు విధించాలని ఆయన అన్నారు.

శ్రీ సాగ పుల్లారెడ్డి (కాం) బిల్లును బలపరుస్తూ గాంధి మహాత్ముడు భూమి గోపాలుని నిధి అని చెప్పారని అంటే భగవంతుడిది అన్న మాట అన్నారు. భూమిని విభజించే అధికారం ప్రభుత్వానిదేనని, యిదివరకు యిక్కడ శ్రీ మదుమలు నరసింగరావు సంఘం వారు చెప్పి ఉన్నారని 12 నుండి 54 వరకు గరిష్ఠపరిమితి నిర్ణయించబడినదని, తర్జన భర్జనలు లేకుండా ఒకే విధంగా బిల్లు చక్కగా వ్రాయబడినదని చిన్న సర్దుబాటులు ఉంటే సరుకోవడం కష్టం కాదన్నారు.

ఇది గాంధి పద్ధతి కాదు

శ్రీ చీకటి పరశురామనాయుడు ఇలా చెప్పారు: కమ్యూనిస్టులు కాంగ్రెసులోకి పైనుంచో క్రిందనుంచో ప్రవేశించి మంత్రి పదవులలో కూడా కుదురుతున్నారు. ఈ బిల్లులోని కొన్ని నిబంధనలు చూస్తే గాంధేయ తత్వానికి విరుద్ధంగా ఉన్నాయి.

ప్రజాస్వామ్యం పేరిట నియంత్రుత్వం కమ్యూనిస్టుల తత్త్వం . సకాలంలో తగు భూముల గురించి రైతు ప్రకటన చేయకపోతే రెండు సంవత్సరాల ఖయిదు రెండు వేల రూపాయల జరిమానా లేదా రెండూ అనడం అసాధారణం. అపూర్వం. ఇది కమ్యూనిస్టు విధానం కాదా? ఒక రైతుకు 20 ఎకరాలు ఉంటే 50 వేల రూపాయల అప్పు ఉన్నదనుకోండి. ఎనిమిది ఎకరాలు ప్రభుత్వం పుచ్చుకుంటుంది. అప్పు— వడ్డీ కలిసి 12 ఎకరాలు పోతే జై—జగన్నాథ్ అనుకుంటూ సితారు పట్టుకు పొమ్మనడం న్యాయమా? అన్యాయమా? ఇది గాంధేయ సిద్ధాంతమా? హానికరమైన వాదం కూడా వెలిసిన రేకంలో ఎకరాకు రు. 500 మించి పరిహారం యివ్వరు. ఇది లాక్కోవడమే అవుతుంది. అంతకుమించిన పదం కూడా వాడగలను గాని అంతటితో ఆగుతున్నాను.

ముఖ్యమంత్రిని నిందించి లాభంలేదు. పైవారు ఒక చట్టం యిచ్చారు. అందులో దానిని యిరుక్కుమన్నారు.

కుటుంబం అంటే అయిదుగురిని ఒకటే చేయడం తప్పు. రైతు గౌరవంగా బ్రతకడానికి పెట్టిన పరిమితి యిచ్చే పరిహారం చాలు. రెండవ పంట భూములు అనే నిర్వచనంకూడా మారాలి. ఎయిదు సంవత్సరాలలో మూడు సంవత్సరాలు నీరు ఉంటే పరిపోతుందనడం న్యాయంకాదు.

శ్రీ ఎస్.ఎల్లప్ప (కాం) బిల్లుబలపరుస్తూ దొనకలి భూముల నిర్వచనం గురించి పునర్విమర్శ చేయాలన్నారు. ఈ బిల్లువల్ల సచ్చిక బరుళ్లు పోయే ప్రమాదం ఉందని గనుక 60లక్షల గొర్రెల కాపరుల జీవనాధారం పోతుందని, ఒక్క గొర్రె కూడా మిగలదని చెప్పారు. భూములు ఇచ్చేటప్పుడు యాచవులుదృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

రైతులకు ముష్టి చిప్ప

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి బిల్లును ఎదిరిస్తూ యిలా చెప్పారు :

వ్యవసాయ కమతాల గూర్చి నివేదిక కోసం పెండేకంటి వెంకటసుబ్బయ్య సంఘాన్ని కాంగ్రెసు ప్రభుత్వమే నియమించింది. ఆ సంఘం వారి నివేదిక రాకముందే ఈ బిల్లును ఎందుకు తెచ్చారు ? గ్రామీణ నాయకత్వాన్ని హతమార్చాలని కొందరు అంటున్నారు. గ్రామీణ నాయకత్వం హతమారితే శ్రీ కృష్ణ ముఖ్యమంత్రి అవుతారు. ఇప్పటి ముఖ్యమంత్రి మా సరసనవచ్చి కూర్చోనుంటే మన్నుంది. ఈ బిల్లు ద్వారా మధ్య తరగతి రైతులను అణగ దొక్కుతున్నారు. ప్రభుత్వం మిగులు భూమిని పంచి పెడ్తామని చెప్పి ప్రతి సెంటును వారికి అమ్ముతున్నారు.

ఆరు నెలలు నాకు ముఖ్యమంత్రి పదవి ఇప్పించండి. నేను వూరికే యిప్పిస్తాను. మీరు భూమిని అపహరిస్తున్నారు. హరిస్తున్నారు. లాక్కుంటున్నారు. పెరుక్కుంటున్నారు. జల్సాలకు రైతులు అప్పులు చేశారు గనుక వాటివూచ కాదంటున్నారు. వారికి అనాథ్యాలు, పిల్లల చదువులు లేవా ? వాటికోసం చేసిన అప్పులు మీరిచ్చే కొద్ది రొక్కం ఎత్తుబారకు సరిహారమే అవుతుంది. అప్పులు ఎలా తీరుతాయి ? సజ్జికయినా మిగులుతుందా. సర్వాదీన నుండి తెచ్చిన అప్పులపై. మీరు రైతులకు యిస్తామన్న ముష్టి చిప్ప కొని యివ్వడం మంచిది.

మరి ప్రభుత్వం బలజరు భూములను తమ క్రింద ఉన్నవాటిని పూర్తిగా ఎందుకు పంచరేదు? ఆ భూమి అక్కడే ఉంటుంది. వాటికి రెక్కలుదాలని అంటున్నారు. అయితే ఎందుకు పంచరు ?

స్త్రీధనం విషయంలో స్త్రీలకు ఆస్తులు లేదు బిల్లునుంచి ఎందుకు మినహాయించకూడదు? కోర్టులకు పోకూడదంటున్నారు. హిందూలాను మార్చేస్తేనేగాని ఈ బిల్లు తేవడానికి వీలులేదు. భూముల తరగతులతో కూడా కొన్నిచోట్ల వీరు పారుతాయి.గాని పంటలు బాగుండవు. 18 సంవత్సరాలు పైబడినవాడు అప్రాప్తవయస్కుడయితే 17వ్వర్ష సంవత్సరాలు ఉన్నవాడు దురదృష్టవంతుడే అవుతాడు. భూముల తరహాను, చివర ఉన్న భూములు దృష్టిలో ఉంచుకోవాలి.

1971 జనవరి 24 నుంచి అన్నారు. ఆ తేదీ పవిత్రత ఏమి ? అంతకు పూర్వం మనుషులయాయులు ఏదయినారిజిష్టరు చేసుకున్నారా? పశువుల వాళ్లు, పరకు తోటలు, తోటలు, అటవీ భూములు ఏమికావాలి? పశుపోషణ వృత్తి ఏమికావాలని కాంగ్రెసు సభ్యులే ఒకరు ఇప్పుడు మాట్లాడి ఉన్నారు.

రైతులు సకారంలో భూముల వివరాలు ఇవ్వకపోతే రెండు సంవత్సరాల శిక్ష విధిస్తామంటున్నారు. తెలిసో తెలియకో ఇవ్వకపోతే యింత శిక్షా? బిల్లులో బుద్ధి జాడ్య జనితుడు (ఇడియట్) వీడు ఇవ్వకపోయినా, వాడికి అదే శిక్షా? అందుకోసం వాడి రక్షకుడు ఆ పని చేయాలట. మిగులు భూములు కొంత యిట్లు కట్టడానికి ఇస్తారు. రెండుపంటలు కట్టాక, కట్ట లేకపోతే ఆకంతులు భూమికూడా ప్రభుత్వానికి దాఖలు అవుతాయి.

కరీంనగర్ జిల్లాలో ఆడవుల శాఖ వారిని గూర్చి కొన్ని ఆరోపణలు ఉన్నాయి. దానిని గూర్చిన సత్యాన్ని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఒక రైతుకు 30 ఎకరాలు చెరువు, 20 ఎకరాల ఆయకట్టు ఉండనుకోండి, ఆతనికి మిగిలేది చెరువు, ప్రభుత్వానికి వచ్చేది భూమి, భూమిని త్యాగం చేసేవారిలో మొదటి వారు కాలేనని ముఖ్యమంత్రి అన్నారు. వారు 1961 లోనేనే ఉంటే బాగుండేది. ఈ గాలికిపోయే పేలపిండి రాజ్యాంగం అన్నట్లయింది. గ్రామీణ నాయకత్వంలోనే ఈనాడు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలో ఉన్నది. ఇది హెచ్చరిక అనండి. విజ్ఞప్తి అనండి. ఏమయినా ఇది యదార్థం. రైతు దేశానికి వెన్నెముక అన్నారు. రైతులు త్యాగాలు చేశారు. స్వరాజ్యం వచ్చింది. పేదలకు ఈ బిల్లువల్ల న్యాయం జరుగదు. రైతులు హతమవుతారు. ఆతనికి చివరకు వచ్చేది చేతికి ముష్టి చిప్ప.

శ్రీ పలవాయి గోవర్ధనరెడ్డి (కాం) బిల్లును బలపరుస్తూ, తాము యువ ప్రతాపుడని కొందరన్నారని, అది సరికాదని, బిల్లు చక్కగా వ్రాశారు. గాని కొంత అసంభవం అందులో తక్కువ ఉన్నట్లు ఉన్నదన్నారు.

రెండుపంటల భూముల నిర్వచనం మారాలని, మధ్య తరగతి రైతులకు రక్షణ ఇవ్వాలని చెప్పారు.

స్త్రీధనం విషయంలో కొంత పునరాలోచన అవసరమన్నారు.

అంతటితో అధ్యక్షస్థానంలో ఉన్న శ్రీ చనిటి జగన్నాథరావు సాయంత్రం 6 గంటలకు సభను వాయిదా వేశారు.

హైదరాబాద్ సంస్థలో రాగి బ్లాక్‌మార్కెట్

అసెంబ్లీలో ఆరోపణలు : మంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1 : స్థానిక గంగ్సువెబర్స్ కర్మాగారంలో వెబర్స్ ఉత్పత్తి ముడిసరుకు అయిన రాగి, కర్మాగారం నిర్వాహక మండలి ఆధ్వర్యంలోనే బ్లాక్ మార్కెట్‌లో అమ్మబడుతున్నట్లు నేడు శాసన సభలో స్వతంత్ర తెలంగాణా ప్రజా సమితి నాయకుడు శ్రీ బి. రత్నసభాపతి ఆరోపించారు.

ఈ ఆరోపణలో ప్రాథమిక నేరంవున్నట్లు రుజువైతే పరిశ్రమలశాఖ కార్యదర్శిచేత తాము వివరంగా దర్యాప్తు జరిపిస్తామని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ జంగం వెంగళరావు హామీనిచ్చారు.

ప్రశ్నోత్తరాల సమయంలో స్వల్పవ్యవధి ప్రశ్నద్వారా ఈ కర్మాగారం గురించి సభలో ప్రస్తావన వచ్చింది.

శ్రీ రత్నసభాపతి వేసిన ప్రధాన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, 1965 లో ప్రారంభం కాబడిన ఈ కర్మాగారం 1968 జూన్‌లో ఉత్పత్తి ప్రారంభించినదనీ, మొదటి సంవత్సరం అనగా 1968—69 లో రు. 447 వేలు నష్టం రాగా, 1969—70లో రు. 297 వేలు, 1970—71లో రు. 148 వేలు లాభం వచ్చినదనీ మంత్రి అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి ఈ సంస్థ ఇప్పటివరకు 1451 మెట్రిక్ టన్నులు రాగి కోటాను పొందినదని ఆయన తెలియజేశారు. ఈ కంపెనీ ఉత్పత్తి చేసే కేబుళ్ళ అమ్మకంలో ఏదైనా అవకతవకలు జరిగినట్లు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ దృష్టికి రాలేదని మంత్రి చెప్పారు.

కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ జీతం నెలకు రు. 2500 అని ఆయన అన్నారు.

గంగాసేల్స్ కార్పొరేషన్ అనే సంస్థ ఈ కర్మాగారం ఉత్పత్తిని అమ్మే ఏజన్సీ అని, ఈ ఏజన్సీకి 1968—69లో రు. 76 వేలపైనా, 1969—70లో రూ. 173 వేలు, 1970—71లో రు. 352 వేలు, 1971—72 రూ లు. 3 లక్షలు కమిషన్ క్రింద యివ్వడం జరిగిందని మంత్రి వివరించారు.

1968—69 లో రు. 447 వేలు నష్టం రావడానికి కారణం ముడి సరుకు అయిన రాగిని బ్లాక్ మార్కెట్‌లో అమ్మి వేయడమేనని శ్రీ రత్న సభాపతి ఆరోపించారు.

1970—71 లో అమ్మకంపై కమిషన్ రు. 352 వేలు చెల్లించితే లాభంతంతకు మించి వుండాలిగాని రు. 148 వేలే లాభం ఆ సంవత్సరంలో పుట్టడంటే ఇందులో ఏదో కుంభకోణం వున్నట్లు ద్యోతకమవుతున్నదని సభ్యుడు స్పష్టీకరించారు. ఈ కంపెనీపై పెట్టిన రు. 50 లక్షల పెట్టుబడిలో రు. 22 లక్షలు ఈక్విటీ పెట్టుబడి అనీ రు.11 లక్షలు పారిశ్రామికాభివృద్ధి సంస్థ పెట్టుబడిఅనీ మంత్రి అంతకుముందు చెప్పిన విషయాన్ని ప్రస్తావించి రు 30 లక్షలకు పైగా ప్రభుత్వసొమ్ము భద్రపెట్టబడిన ఈ సంస్థ వ్యవహారాలను ప్రభుత్వం నిశ్శబ్దంగా చేయడం తగదని శ్రీ రత్నసభాపతి హెచ్చరించారు.

ఈ సభ్యుని వాదానికి పలువురు ప్రతిపక్ష సభ్యులు మద్దతు తెలుపుతూ, మంత్రి ఇందుగురించి కుణ్ణంగా విచారణ జరిపించాలని అన్నారు.

ముడి సరుకును దుర్వినియోగం చేసి పట్టుకు కనబడటం లేదని కర్మాగారం లెక్కలన్నీ పూర్తిగా తనిఖీ చేయడం జరిగిందని మంత్రి అన్నారు.

ఏజన్సీని నిర్వాహక మండలి సభ్యులే 2 3 మెజారిటీతో నిర్ణయించారని, ఆ తరువాత అనుభవాల దృష్ట్యా ఆ ఏజన్సీని రద్దు చేస్తూ నోటీసు జారీ చేయడం జరిగిందని శ్రీ వెంగళరావు తెలియ జేశారు.

మంత్రి సమాధానంతో సంతృప్తి చెందకుండా వున్న సభ్యుల ఒత్తిడిపై శ్రీవెంగళరావు ఈ వ్యవహారంలో ప్రాథమిక నేరం వున్నదని రుజువైతే పరిశ్రమల శాఖ కార్యదర్శిచేత దర్యాప్తు జరిపించగలమని హామీ నిచ్చారు.

ఈ కర్మాగారంలో మొదటి నుంచి సన్నిహిత సంబంధంవున్న పరిశ్రమలశాఖకుచెందిన అధికారి ఏ దర్యాప్తు జరిపితే ఫలితం ఎల్లా వుంటుందో తమకు తెలుసునని అయినప్పటికీ ఆ దర్యాప్తు పూర్తి కాగానే సభాపతికి నివేదిక పెట్టవలసి శ్రీ రత్నసభాపతి కోరారు.

ఫలితంఎల్లావుంటుందో తెలిసినప్పుడు నివేదికను సభకు సమర్పించి ఏమి ఉపయోగమని మంత్రి శ్రీ వెంగళరావు నవ్వుతూ సమాధానం యిచ్చారు.

శ్రీ రత్న సభాపతి మళ్ళీతన కోరికను వెలిబుచ్చగా, అధ్యక్షస్థానంలోవున్న సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి జోక్యం చేసుకుని, మీరు ఆయనను ఎందుకు అడుగుతారు?నన్ను అడగాలి. నివేదిక రాకపోతే మీరు మరొక ప్రశ్న వేయండి. అప్పుడు వచ్చి తీరుతుంది. అది సభముందుకు వచ్చేట్లు నేను చూస్తాను అని అన్నారు.

కంపెనీలలో అక్రమ చర్యల నిరోధానికి బిల్లు

లోక్‌సభలో త్వరలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 1: కంపెనీలలో అవాంఛనీయమైన దోరణులను, పద్ధతులను నిలో ధించడానికి కంపెనీల సవరణ బిల్లును కొద్ది రోజులలో లోక్‌సభలో ప్రవేశ పెట్టనున్నామని నేడు రాజ్యసభలో కంపెనీల వ్యవహారాల శాఖమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి చెప్పారు.

శ్రీ కోట పున్నయ్య, శ్రీ డి. పి. సింగ్‌లు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, డివిడెండ్ల చెల్లింపు, డిపాజిట్లు తీసుకోవడం తదితర విషయాలలో అక

గంటల పంచాంగం

శ్రీ పరీధావినామ సం. ఆషాఢ బ. అష్టమి 1972వ సం. ఆగస్టు 2 బుధవారం బుధ: బ. అష్టమి : రా. 12.23, అశ్విని : ఉ. 7.58, వర్జ్యం : సా. 4.57 మొదలు 6.27 వరకు.

1972వ సం. ఆగస్టు 3 గురువారం గురు : బ. నవమి : రా. 10.02, భరణి, ఉ. 6.27, కృత్తిక తె. 4.55 వర్జ్యం సా. 5.41 మొదలు 7.11 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నపకార యత్నియము తన మనంబునకుం దా
నొరులను వర్తి సేయుటకి
పరయణము పరమ ధర్మపథములెల్లన్
(సుభాషితము)

శ్రీ పరీధావినామ సం. ఆషాఢ బ. అష్టమి
బుధవారం

ఆంధ్రప్రదేశ్ భూమి సంస్కరణల బిల్లు

—:o:—

ఆంధ్రప్రదేశ్ భూమి సంస్కరణల బిల్లుమ ముఖ్యమంత్రి రాష్ట్ర శాసన సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు చాలా దీర్ఘంగాను, జటిలంగాను ఉంది. స్థూలంగా అందులో ఉన్న తక్కిన విషయాలను గురించి మాత్రమే ప్రస్తుతం సమీక్షచేయడం సాధ్యం అవుతుంది. ఇప్పుడు ఈ బిల్లులో నిర్ణయించిన పరిమితులు—బిల్లులో నిర్ణయింపబడిన కుటుంబానికి నాలుగువేళ్లు నోట్లోకి పోయే విధంగా సరిపోతాయా అన్నది—విశేషమైన విషయం. ఇటువంటి అంశాలు సూక్ష్మంగా పరిశీలన చేయవలసినటువంటివి. ఆదేవిధంగా పరిహారం విషయం గూడాను.

ఈ మొదలైన కొన్ని విషయాలను ప్రస్తుతానికి అట్లా ఉంచి, బిల్లు యొక్క భాషా శరీరాన్ని పరిశీలించినట్లయితే, అది సామాన్య మానవుడు తేలికగా అర్థంచేసుకోజాలనంత క్లిష్టంగా ఉంది. అసలు ప్రజాస్వామ్యం అనగానే ప్రజలకు సంబంధించిన ఏ బిల్లు తెచ్చినా, అది అటూ ఇటూగా అందరికీ అర్థం అయ్యేట్టుగా ఉండాలి. ముఖ్యంగా రైతులకు సంబంధించిన విషయాలకు సంబంధించిన బిల్లులు తెస్తున్నప్పుడు, ఆ బిల్లులు ఆ రైతులకు అర్థం అయ్యేట్టుగా ఉండాలి. ఎందుచేతననగా, రైతులలో అట్టే మంది పెద్దచదువులు చదివిన వారు కారు. ఎవరిచేతనో ఆ బిల్లుల అర్థాలు చెప్పించుకొంటారు. ఈ కారణంచేత సాధ్యమైనంత వరకు ఇటువంటి బిల్లులు అక్లిష్టంగా, అసందిగ్ధంగా ఉండవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మనం సోషలిజాన్ని నిర్ణయించ బోతున్నాము గనుక, మనం చేసే ప్రతిపనిలోను సామాన్య ప్రజానీకానికి నిమగ్నత అన్నది ఏర్పడాలి గనుక, ఇది మరీ ప్రాముఖ్యమైన విషయం అవుతున్నది. పెరి. ఈ విషయాన్ని ఇప్పటి వారు ఇంకా సరిగ్గా అర్థం చేసుకోలేదు గాని, మన పూర్వులు చాలా బాగా అర్థం చేసుకున్నారు. ప్రకృష్టమైన ఏ ముఖ్యవిషయాన్ని చెబుతున్నా అది అల్పాక్షరములతో కూడినదై ఉండాలి. అసందిగ్ధంగా ఉండాలి. సారవత్తుగా ఉండాలి. విశ్వతోముఖంగా ఉండాలి—అంటూ వివరించారు. ఇటువంటి సూత్రాల దృష్ట్యా చూచినట్లయితే, ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ భూమి సంస్కరణల బిల్లు అతి క్లిష్టంగాను, సామాన్య జనునికి దుర్లభ బోధంగాను ఉండేట్లు కన్పిస్తున్నది.

ఈ విషయాన్ని ఇట్లా ఉంచినా, ఈ బిల్లులో ట్రిబ్యునల్‌లు మొదలైన కొమాటం చాలా ఉంది. సామాన్యుడైన రైతుపై గురుతరమైన బాధ్యతలను విధిస్తున్నది. అతని భూమిని గురించి లెక్కల వివరాలు అతనే సిద్ధంచేసి ట్రిబ్యునల్‌లకు సమర్పించవలసి ఉంటుంది. ఇంకా ఇటువంటి పనులు మరికొన్ని గూడా ఉన్నాయి. పాలం గల ఆసామీని ఈ బిల్లు ఒక విధమైన విక్షేపంతో కూడిన దృష్టితో చూస్తున్నట్లు కన్పిస్తుంది. ట్రిబ్యునల్‌కు ఒక విధమైన "డిటెక్టివ్" పనిని గూడా ఈ బిల్లు అప్పగిస్తున్నట్లు కన్పిస్తున్నది. ఇటువంటి కొమాటం కొన్ని కొన్ని సందర్భాలలో నిత్యము వ్యవసాయం చేసి, పంటలు పండించే పనులలో నిమగ్నం అయి ఉండే సామాన్యులకు కొంత గాబరా గూడా కలిగించవచ్చు. ఇప్పటి రైతులోకంమీద ఈ బిల్లు క్రింద ఏర్పాటుచేసే ట్రిబ్యునల్ ఒక విధమైన సర్వాధికారిగా సిద్ధం అయ్యేట్లు కన్పిస్తున్నది. అనగా ఈ భూమి సంస్కరణల తాలూకు పరిపాలనా వ్యవస్థానం పట్టి తలబరువుగా తయారు కాగల ధోరణులు బిల్లులో కన్పిస్తున్నాయి.

స్థూలంగా బిల్లులో కన్పిస్తున్న కొన్ని విషయాలు ఇట్లా ఉన్నాయి. సూక్ష్మ పరిశీలనలో ఇంకా అనేక అంశాలు కన్పించవచ్చు.

—:o:—

పోరంకి బల్లకట్టు నడిపిన వ్యక్తి అరెస్టు

విజయవాడ, ఆగస్టు 1: 12 మందిని పొట్టను పెట్టుకున్న పోరంకి బల్లకట్టు ప్రమాదం సందర్భంగా బల్లకట్టు నడిపిన అరెస్టయ్యాడు. వెంకటేశ్వర్లు (వయస్సు 40) అను నిన్న అరెస్టు చేసినట్లు ఎస్. పి. శ్రీ కె. వి. శ్రీరాంకుమార్ నేడిక్కడ ప్రకటించారు. అరెస్టైనవ్యక్తి స్వగ్రామం తాడిగడప. ఎక్కువ జనాన్ని, ఎక్కువ బరువులను ఎక్కించుకుని అశ్రద్ధగా బల్లకట్టు నడిపిన నేరం పై అతనిని అరెస్టు చేశారు. ఈ ప్రమాదంలో యింతవరకు 12 మృతదేహాలు దొరికాయి. మరి ఒక వ్యక్తి జాడ తెలియలేదు. మొత్తం జాడ లేకుండా పోయిన వారిసంఖ్య అధికార అంచనాలను బట్టి 13 మాత్రమే కాగా 12 శవాలు దొరకటంవాటిని గుర్తించడం జరిగింది.

పత్రికల పరిచయం లేని నిమ్మలూరు గ్రామం

విజయవాడ, ఆగస్టు 1: కృష్ణా జిల్లా నిమ్మలూరు గ్రామంకు ఏ ఒక్క పత్రిక కూడా వెళ్లదు. అంత వెనుకబడిన గ్రామమది. అయితే ఆ గ్రామస్తులు అభివృద్ధి కార్యక్రమం పట్ల ఉత్సుకత చూపుతున్నారు అని కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు ప్రకాశం శతజయంతి కార్యాచరణ సంఘంవారి బందరు సమావేశంలో తెలియ జేశారు.

జిల్లాలో ఆదర్శ గ్రామంగా నిమ్మలూరును అభివృద్ధి పరచడానికి నిర్ణయించారు. గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తారు.

పంచాయితీ సహకార సంఘం, ధర్మ సంస్థల వారిని మొదట పత్రికలు తెప్పించమని తాము కోరామని శ్రీ కోటేశ్వరరావు చెప్పారు.

చీరాలగోపాల్‌పార్కులో మున్సిపల్ కౌన్సిల్‌చే కొట్లు నిర్మాణం: ప్రజల నిరసన

(స్వకీయ విలేఖరి)

చీరాల, ఆగస్టు 1 : చీరాల—పేరాలకు మధ్యనున్న గోపాల్‌పార్కులో మున్సిపల్ కౌన్సిలు వారు కొట్లు నిర్మిస్తున్నందుకు ప్రజలు నిరసన వ్యక్త పరుస్తున్నారు.

శ్రీ అబ్దుల్ అజీజు అధ్యక్షతన మొన్న గోపాల్ పార్కులో గొప్ప బహిరంగ సభ జరిగింది.

"కొట్ల నిర్మాణం మానవలసినదిగా జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, వాటిని లెక్క చేయక పనిసాగిస్తున్నారు. అసెంబ్లీలో ఈ విషయమై ప్రస్తావన చేయగా స్థానిక పరిపాలనా శాఖామాత్యులు దర్యాప్తు చేయించనున్నట్లు తెలియ జేశారు. కాని మన మున్సిపాల్టీవారు ప్రజాభిప్రాయాన్నిగాని, ప్రభుత్వ ఉత్తర్వులనుగాని ఖాతరు చేయక పోవటం "శోచనీయం" అని శ్రీ అజీజు పేర్కొన్నారు.

"ఇప్పుడు మున్సిపాల్టీవారి అదీనములో ఉన్న నాల్గు కొట్ల మీద కొన్ని వేల రూపాయల అద్దెబాకీ ఉన్నది. ప్రతి మూడు సంవత్సరాలకు కొట్లను వేలము వేయవలసి ఉండగా, అటువంటిది ఇంత మటుకు జరగలేదు. అటువంటప్పుడు కట్టబోయే కొట్ల మీద సుమారు రు 40 వేల దాకా ఆదాయం రాగలదని మున్సిపల్ వారు ప్రజలను తప్పుడు త్రోవ పట్టించేది మాత్రమేనని" శ్రీ ఎ.సాంబ్. రాజారెడ్డి అభివర్ణించారు. పార్కుచుట్టు ప్రజలు అలజడి చేస్తున్నారు. అందువలన కొట్లు నిర్మిస్తున్నామని మున్సిపల్ కౌన్సిలు వారు చెప్పటం, వారి చేతకాని తనాన్ని చాటుతున్నదని శ్రీ రాజారెడ్డి అన్నారు.

"మున్సిపల్ అమోదం లేనిదే ఏ కట్టడం నిర్మాణం చేసినా ప్రజలు శిక్షార్హులు అయినప్పుడు, ఆర్. అండ్ బికి చెందిన పార్కు స్థలంలో ఎవరి అనుమతి లేకుండా మున్సిపాల్టీ వారు 28 కొట్లు నిర్మాణం ప్రారంభించుట దండనీయం కాదా" అని స్థానిక అడ్వకేటు శ్రీ నల్లమోతు రాజగోపాలరావు ప్రశ్నించారు. "మున్సిపల్ కౌన్సిలు జూలై 31వ తేదీన అత్యవసర సమావేశం జరుపుటకు అజెండా పంపినదని, దానిలో ఈ కొట్ల నిర్మాణము పట్ల ప్రభుత్వ స్థలములో అనుమతి ఇవ్వ వలసినదిగా కలెక్టరును కోరటం జరిగినదని, దీనిని బట్టి ప్రభుత్వ ఆమోదము లేకుండా మున్సిపాలిటీ వారు నిర్మాణం మొదలు పెట్టినట్టు నిరూపణ అవుతున్నది." అని శ్రీ రాజగోపాలరావు తన ఉపన్యాసంలో తెలియచేశారు. "చెండర్లు రాకుండా చేసి, ఒక వ్యక్తికి ఇంత పని అప్పచెప్పి మున్సిపాల్టీ పక్షపాత దృష్టితో వ్యవహరిస్తున్నదని ఆరోపించారు.

గోపాల పార్కులోని ఒక భాగంలో కొట్లు నిర్మిస్తున్నందుకు కొన్ని వందలు, ప్రజలు ప్రభుత్వానికి అర్జీలు పంపి, పార్కును అభివృద్ధి పరచవలసినదిగా కోరారు.

ఒంగోలు జిల్లా కలెక్టరు గత రెండు రోజులుగా చీరాలలో మకాం వేసి ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. ప్రజల వాహ్యాళికి పరియైన పార్కు లేనందున, చీరాల—పేరాలకుమధ్య గల్గిన గోపాల్ పార్కును, పార్కుగానే అభివృద్ధి పరచాలనే ఉద్దేశ్యం అధిక సంఖ్యాకులలో నున్నట్లు వ్యక్త మవుతున్నది.

చీరాల పార్కులో దుకాణాల నిర్మాణం

మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

చీరాల, ఆగస్టు 1 : మున్సిపల్ చైర్మన్ శ్రీ వి. నాగేశ్వరరావు అధ్యక్షతన చీరాల పురపాలక సంఘ సభ్యుల ప్రత్యేక సమావేశం జరిగింది. గోపాల్ పార్కులో దుకాణాలు నిర్మించడానికి కలెక్టర్ అనుమతిని కోరడానికి కవున్సిలర్లు శ్రీ ఉస్మాన్ ఆలీబేగ్, శ్రీ కన్నేటి వెంకట్రావు వ్యతిరేకించారు. పార్కులేకుండా చేయడం పట్ల ప్రజలు ఆందోళన చెందుతున్నారన్నారు.

అంచనా వేసిన వ్యయం ఎక్కువుగా వున్న వడ్డీ రేటులవల్ల దుకాణాల నిర్మాణం గిట్టుబాటు అయే పని కాదన్నారు. ఏలా అయినా తీర్మానంను సమావేశంవారు ఆమోదించారు.

గని ప్రమాదంలో 17 మందిమృతి

క్వీన్స్ లాండ్‌లో సంఘటన

బ్రిస్బేన్, ఆగస్టు 1:నిన్న ఇప్స్విచ్ సమీపంలోని ఒక బొగ్గు గనిలో సంభవించిన రెండు ప్రేలుడు సంఘటనలలో 17 మంది మరణించారని క్వీన్స్‌లాండ్ గని అధికారుల ప్రతినిధి ఒకరు చెప్పారు.

మొదట సంభవించిన ప్రేలుడులో ముగ్గురు గని కార్మికులు మరణించారు. రెండవసారి జరిగిన ప్రేలుడులో 14 మంది మరణించారు.

మొదట సంభవించిన ప్రేలుడులో ముగ్గురు గని కార్మికులు మరణించారు. రెండవసారి జరిగిన ప్రేలుడులో 14 మంది మరణించారు 51 సంవత్సరాల కాలంలో క్వీన్స్‌లాండ్ గనిలో ఇంత పెద్ద ప్రేలుడు సంభవించడం ఇదే ప్రథమం. ఈ గని సూపరీటేయ వలసిందిగా అధికారులు ఉత్తర్వు చేశారు.

క్వీన్స్‌లాండ్ రాష్ట్ర గవర్నర్ సర్‌కోలిన్ హన్నా మరణించిన కార్మికుల పట్ల సంతాపం వ్యక్తపరచారు.

వన్య మృగరక్షణకు కేంద్రశాసనం

పార్లమెంటుకు అధికారమిస్తూ శాసనమండలి తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 1: వన్యమృగ రక్షణకు సంబంధించిన శాసనాన్ని చేయడానికి పార్లమెంటుకు అధికారమిచ్చే తీర్మానాన్ని నిన్న శాసనమండలి ఆమోదించింది. ఈ తీర్మానాన్ని అటవీ శాఖామంత్రి శ్రీ రాజాసాగి సూర్యనారాయణరాజు ప్రతిపాదిస్తూ, వన్యమృగ రక్షణకు దేశ వ్యాప్తంగా ఒకే చట్టం ఉండటం మంచిదని అందుచేత తాము ఈ తీర్మానాన్ని ప్రవేశ పెట్టామని చెప్పారు. అయితే రాష్ట్రమే ఇందుకు చట్టం చేయవచ్చునని ఉన్న అధికారాన్ని కేంద్రపరం చేయనక్కర లేదని ప్రతిపక్ష సభ్యులు శ్రీ అచ్యుతరామరాజు, రాజగోపాల నాయుడు ప్రభృతులు వాదించారు.

రాష్ట్రాల సరిహద్దులలో గల అడవులలో ఉండే మృగాల రక్షణ వ్యవహారంలో ఒక రాష్ట్రం చట్టం చాలదని, ఒక రాష్ట్రంలో ఈ చట్టం ఉండి సరిహద్దు రాష్ట్రంలో లేకపోతే కష్టమని శ్రీ కె. రోశయ్య చెప్పారు.

అనంతరం ఈ తీర్మానాన్ని అధ్యక్షులు శ్రీ తోటరామస్వామి వోటింగ్‌కు పెట్టి తీర్మానాన్ని సభవారు ఆమోదించినట్లు ప్రకటించారు.

రాజకీయకార్యకర్తలతో డ్రామాటుతో వస్తుపంపిణీ: వినియోగంపై అదుపు

ధరల తగ్గింపునకు కాంగ్రెస్ ఎం.పి.ల సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : ధరల పెరుగుదల, దానిని ఎదుర్కొనే చర్యలను గురించి నిన్న పార్లమెంట్రం కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చర్చ జరిగింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్ ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి రెండు వందల మందికి పైగా సభ్యులు హాజరయ్యారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, ఆర్థిక మంత్రి శ్రీ చవాన్, వ్యవసాయమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ తదితర మంత్రులు కూడా సమావేశానికి హాజరైనారు.

ధరలను అదుపు చేయడానికి లోటుదారి ద్రవ్య విధానంపై తీవ్రమైన అదుపు, సంఘ వ్యతిరేక శక్తులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం, ఉత్పత్తికి ఉపయోగపడని ఖర్చుపై అదుపు, లక్ష్యతుడ్డిగల రాజకీయ కార్యక్రమం పంపిణీ యంత్రాంగంతో అనుసంధానం జరగాలని సభ్యులు మాట్లాడారు.

చర్చ ఆసాంతమూ జరిగింది. శ్రీయుతులు బిభూతిమిశ్రా, ప్రొఫెసర్ వి. కె. ఆర్. వి. రావు, బిడిన్ కులకర్ణి, కె. డి. మాలవ్యా ఎ. పి. శర్మ, బి. వి. నాయక్, ఎ. జి. కులకర్ణి చర్చలో పాల్గొన్నారు.

ఉత్పత్తికి ఉపయోగించని ఖర్చునుఅదుపు చెయ్యకపోతే లోటుదారి ద్రవ్య విధానం పెరుగుతూ పోతుందని ప్రొఫెసర్ రావు అన్నారు. ఖచ్చితమైన లక్ష్యం పెట్టుకుని అక్రమ విద్యార్థుల, బ్లాక్ మార్కెట్‌దార్లకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం నడపాలని ఆయన కోరారు. ప్రాథమిక అత్యవసర వస్తువులను సామాన్య ప్రజలకు కనీస ధరలకు సరఫరా చేయాలని ఆయన చెప్పారు.

శ్రీమాలవ్యామాట్లాడుతూ,వినియోగంపై అదుపు వుండాలని, చౌక ధరల దుకాణాలు, రాజకీయ కార్యకర్తల తోడ్పాటు ద్వారా పంపిణీ వ్యవస్థను విస్తరింప జేయాలని కోరారు.

తక్కువ ఆదాయ వర్గాల వారికి వర్తిజీ రేట్లను అత్యవసర వస్తువులు లభించగలందులకుగాను రెండు ధరల పద్ధతిని ప్రవేశపెట్టాలని ఆయన వాదించారు.

శ్రీ ఎ. పి. శర్మ మాట్లాడుతూ, ప్రభుత్వోద్యోగులకు డబ్బు రూపంలోగాక సమంజస్యమైన ధరలలో అత్యవసర వస్తువుల రూపంలో అధికధర కరువుభత్యం చెల్లించాలని కోరారు.

శ్రీ ఎ. జి. కులకర్ణి మాట్లాడుతూ, ఎరువులు సమంజసమైన ధరలకు లభించక పోవడంవల్ల ఆహారోత్పత్తి దెబ్బ తినే ప్రమాదం ఉన్నదని అన్నారు.

శ్రీ బిభూతిమిశ్రా మాట్లాడుతూ,సంఘ వ్యతిరేక శక్తుల అధికారుల మధ్య లాలూచీ ఉన్నదని వారిపై తీవ్రంగా చర్య గైకొనాలని అన్నారు.

'కొండ త్రవ్వి ఎలుకను తీసినట్లుంది'

భూకమతాల పరిమితి బిల్లుపై మార్క్సిస్టుపార్టీ నిశితవిమర్శ

విజయవాడ, ఆగస్టు 1: నిన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన భూకమతాల పరిమితిబిల్లు కొండను త్రవ్వి ఎలుకను పట్టిన చందాన వున్నది. ఈ బిల్లులోని అంశాలు భూమి లేని వారికి కొద్ది పాటి భూమి కలవారికి కూడా వ్యతిరేకంగా వుండటమే గాక కాంగ్రెసు పార్టీ వారు ఏర్పాటు చేసిన కమిటీల సూచనలకు కూడా వ్యతిరేకంగా ఉన్నాయి. కుటుంబం యొక్క నిర్వచనమే మార్చి వేయబడినది.

ఈ బిల్లు క్రింద భూమి లేని వారికి భూములు పంపిణీ చేసినా వారు ప్రతిఏటా భూమి శిస్తు కన్నా 5 రెట్లు కనీసం 10 సంవత్సరాల దాకా పైన కట్టవలసి వుంటుంది. ఇది గాక వారు యిటీవల కొన్ని ఏండ్ల క్రితం పెంచబడిన భూమి శిస్తును కూడా చెల్లించవలసి వుంటుంది.

భూస్వాములు ఎక్కువగా గల కాంగ్రెసు పార్టీ మవుళికమైన సంస్కరణలు ప్రవేశపెట్టడంలో మరోసారి విఫలమైందని దీనిని బట్టి రుజూ అయింది" అని ఆంధ్రప్రదేశ్ మార్క్సిస్టు పార్టీ భూకమతాల పరిమితి బిల్లును నిశితంగా విమర్శిస్తూ నేడొక ప్రకటన జారీ చేసింది.

ఈ ప్రకటనలో భూసంస్కరణల పై ప్రభుత్వం చెప్పిన పెద్ద పెద్ద కబుర్లన్నీ కేవలం డగా, మా వుద్దేశంలో కేవలం రైతులు, రైతుకూలీలు సంఘటితంగా పోరాడితేనే భూసంస్కరణలు సాధ్యం కాగలవు. అని పార్టీ పేర్కొన్నది.

ఆంధ్రలో మరో ఐదు సహకార చక్కెర ఫ్యాక్టరీలకు కేంద్రం అనుమతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 1: గురజాల, హనుమాన్ జంక్షన్, మందసా మిరియాల గూడా ఇబ్రహింపట్నంలలో చక్కెర ఫ్యాక్టరీల స్థాపనకు కేంద్రం నుంచి అనుమతి పత్రాలు వచ్చాయని నిన్న శాసన మండలిలో హార్టికల్చర్ ఫ్యాక్టరీల మంత్రి శ్రీ జి. రాజారాం చెప్పారు.

అంతకు ముందు శ్రీ భుజంగరావు అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ, రేణిగుంటలో చక్కెర ఫ్యాక్టరీని వెంకోల్పడానికి వచ్చిన దరఖాస్తును సిఫార్సు చేస్తూ, కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం పంపినదని దీనిపై ఎప్పుడైనా అనుమతి పత్రం రావచ్చునని ఢిల్లీలోని ఆంధ్ర ప్రత్యేకోద్యోగి తెలియజేశారని చెప్పారు.

ఎన్ని ఫ్యాక్టరీలకు అనుమతి పత్రాలు వచ్చాయని ప్రశ్నించగా ఐదు ఫ్యాక్టరీలకు వచ్చినట్లు మంత్రి చెప్పారు.

శ్రీ పి. భుజంగరావు అడిగిన మరో ప్రశ్నకు గ్రంథాలయ శాఖ మంత్రి డా. చేనానంద రావు జవాబిస్తూ, జిల్లా గ్రంథాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సర్వీసులను రాష్ట్ర ప్రభుత్వ సర్వీసులుగా పరిగణించే ప్రతిపాదన ఉన్నట్లు చెప్పారు.

నూరో అనుబంధ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విధంగా చేయడం వల్ల ప్రభుత్వానికి అదనంగా సుమారు రు. 8 లక్షలు ఖర్చు కాగలదన్నారు.

—:o:—

పాక్ యుద్ధకైదీలపై 4.50 కోట్ల ఖర్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 1: పాకిస్తానీ యుద్ధ ఖయిదీల పై 1972 జూన్ 30 తేదీవరకు రు. 4,50,58000 ఖర్చు చేయబడిందని రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రాం ఇవాళ రాజ్యసభలో శ్రీ వి. సత్యనారాయణ ప్రశ్నకు జవాబుగా చెప్పారు.

అనావృష్టి ప్రాంతాల సహాయానికి రు. 1 కోటి విడుదల

—వైసూరు ముఖ్యమంత్రి ప్రకటన

బెంగుళూరు, ఆగస్టు 1: రాష్ట్రంలో అనావృష్టి ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలకు కోటి రూపాయలు విడుదలచేయాలని నిర్ణయించినట్లు వైసూరు ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అర్సు నిన్న శాసనసభలో ప్రకటించారు.

బిజాపూరుజిల్లా రెండు తాలూకాలు దుర్భిక్షానికి గురయ్యాయన్నారు. ఆకలి చావు సంభవించకుండా చూస్తామన్నారు. దుర్భిక్ష ప్రాంతాలకు ఆహార ధాన్యాలు తరలిస్తున్నామన్నారు. అనావృష్టికి గురయిన ప్రాంతాలలో సాధ్యమైనంత ఎక్కువ మందికి పని కల్పించడం జరుగుతుందన్నారు.

భూసార పరిరక్షణకు కోటి రూపాయలు బడ్జెటులో కేటాయించడం జరిగిందని దానిని విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వేయి మందినీటి బావుల త్రవ్వకానికి నిధుల విడుదలకు సంసిద్ధతను తెలియ జేశారు.

జవర్, బజ్జాలు అందచేయడం సాధ్యం కాదన్నారు. బీజాపూర్ జిల్లాలో అనావృష్టి పరిస్థితులను వివరిస్తూ శ్రీ ఎస్. వై. పాటిల్ కన్నీరు పెట్టుకున్నారు. పశుగ్రాసంలేదనితినడానికి తిండిలేదని కూడా ఆయన చెప్పారు.

బెంగళూరు జిల్లా అన్నెకల్ తాలూకాలో ప్రజలు ఆకులు తింటున్నారని, మంచినీటికి కూడా కొరత ఏర్పడిందని శ్రీ రామస్వామి (సం. కాం.) చెప్పారు.

ఎలాగని శ్రీ వై. వెంకటరావు (స్వ. తె. వ. స) అనగా, ఇప్పుడిప్పుడే ఇందు గురించి సమాచారం తెలిసిందని మంత్రి చెప్పడం చాలా సిగ్గుచేటు అని శ్రీ వంకా సత్యనారాయణ(క)అన్నారు.

మంత్రి : పోలీస్ అధికారులకు దీనితో సంబంధం ఉన్నదని ఇప్పుడే తెలిసింది.

శ్రీ (శ్రీకృష్ణ : "కాబరెట్" నర్తకులను పోలీస్ అధికారులు మానభంగం చేశారు. ఈ సంఘటనను గురించిన సమాచారం అంతా మాకు తెలిసినంత వరకు చేయు మంత్రిగారికి నిన్ననే అంద జేశాము. రాష్ట్ర రాజధానిలోనే ఇటువంటి దారుణమైన సంఘటన జరిగి వారం రోజులైనా, శాసన సభలో ఇందు గురించి ప్రస్తావించినా, మంత్రిగారు సంపూర్ణమైన సమాచారంతో రాలేక పోవడం ప్రభుత్వ అసమర్థతను తెలుపుతున్నది.

మంత్రి : ఇందులో జాగుగానీ, దీనిని దాచిపెట్టే ప్రయత్నంగానీలేదు. పత్రికలలో మీరూ, నేనూ చూచాము. నిన్న మీరు అడుగగానే, నేను అధికారులను ఆ సమాచారంకోసం అడిగాను. అది ఇప్పుడు అందగానే సభకు తెలియజేశారు.

శ్రీ (శ్రీకృష్ణ : నర్తకులను పోలీసులు మానభంగం చేసిన మాట నిజమా ? కాదా ! అది చెప్పండి.

మంత్రి : ఏదైనా, పత్రికలలోను, సభలోను రాగానే, అధికారులను వివరాల కోసం అడిగాను. వారితో ఇంకా నేను చర్చలు జరుపుతున్నాను.

రాష్ట్ర రాజధానిలోనే పరిస్థితి ఇలాఉంటే ఎలాగని శ్రీ కొండాలక్ష్మణ్‌బాపూజీ (కాం) విభ్రాంతిని వ్యక్తం చేశారు. మొదట్లోనే అధికారులతో ఇందుగురించి ఎందుకు చర్చించ లేదు అని ఆయన ప్రశ్నించారు.

పోలీస్ అధికారులు నిన్న నగరంలో మహాకాళి జాతర్ సందర్భంలో నిర్బంధంలో ఉన్నారని, ఐ. జి. పి. ఈ సంఘటనను గురించి నివేదిక పంపుతామని చెప్పారని మంత్రి అనడంశ్రీ కొండా లక్ష్మణ్‌కు మరింత ఆశ్చర్యాన్ని కలిగించింది. మహాంకాళి జాతర నిన్న కాదని, మొన్న జరిగిందని తెలుసుకోండి" అని శ్రీ లక్ష్మణ్ అన్నారు.

ఈ దశలో మంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు ఈ వ్యవహారంలో జరిగిన ఆలస్యానికి తాము చింతిస్తున్నామని అన్నారు. సంపూర్ణమైన సమాచారాన్ని తాము త్వరగా తెప్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

నగర పోలీస్ అధికారులపై ఇటువంటి ఆరోపణలు చాలా ఉన్నాయని శ్రీమతి ఈశ్వరీబాయ్ (రిపబ్లికన్) అన్నారు. ఈ కేసుకు సంబంధం ఉన్న పోలీస్ అధికారులను ముందు సస్పెండ్ చేయమని ఆమె వాదించారు.

మరొక రాష్ట్రంనుంచి ఇక్కడికి వచ్చిన వారిని గౌరవించవలసినది పోగా పోలీస్ అధికారులే మానభంగం చేయడం, వాళ్లను స్పృహకోల్పోయేలాగ కొట్టడం ఇటువంటి తీవ్రమయిన సంఘటనలను మంత్రిగారు చిన్నగను దోచుకుట్టిన రీతిన తీసుకోవడం శోచనీయమని ఇతర రాష్ట్రాల విషయంలో సిగ్గుచేటయిన సంఘటన అని శ్రీ ఎం.నాగిరెడ్డి (క.)విమర్శించారు. ఇంగ్లండులో జరిగినట్లు ఇక్కడకూడా మంత్రిగారు తమ పదవికి రాజీనామాచేయాలనిఆయనఆగ్రహంగా కేకలువేశారు.

అనంతరం సభాపతి శ్రీ రంగారెడ్డి సంపూర్ణమైన సమాచారాన్ని సభకు రేపు అందజేయ మని మంత్రిని ఆదేశించగా, మంత్రి అందుకు సరే అని అన్నారు.

దినఫలం

సూర్యుని వ్యవహారాలకు : ఆగస్టు 2 బుధవారం—తిథి మంచిదికాదు. ఉదయం గం 7.58 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 3 గురువారం—మంచిదికాదు.

(పయాణాలకు : ఆగస్టు 2 బుధవారం—తిథి మంచిదికాదు. ఉదయం గం 7.58 వరకు నక్షత్రం మంచిది. (మృత్యుయోగం మంచిది కాదు) తరువాత మంచిదికాదు. (కాలయోగం మంచిదికాదు.) 3 గురువారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిదికాదు. (ఉదయం గం 6.27 వరకు పద్మయోగం మంచిది. తరువాత లంబయోగం మంచిదికాదు.)

జన్మదినఫలం : ఆగస్టు 2—ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సులువుగా నెరవేరుతాయి. కాని కొంతమంది మిత్రుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. రావలసినడబ్బు సమయానికి అందక పోవడం వలన యిబ్బంది కలుగు తుంది. ఉద్యోగంలో మీ కృషిని అధికారులు గుర్తించగలరు. సహనముతో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కాగలరు.

2-8-72 బుధవారం
తేదీ సం. 1894 శ్రావణమాసం 11

మేషం

వృత్తిలో ఆదాయం పెరుగు తుంది. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగు తుంది. విలాస వస్తువులు కొంటారు. భరణీనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

అధిక వ్యయం జరుగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. సహనముతోకూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. శ్రమయాణాల్లో శ్రమ కలుగు తుంది. మృగశిర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. శుభకారాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. పునర్వసూ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

మీకంటే పెద్దవారుకూడాకొన్నివ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. పుష్యమీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కన్య

కొన్ని వ్యవహారాల్లో ప్రయోజనం లేని శ్రమ కలుగు తుంది. ఉద్యోగంలో ఎవరినీ విశేషంగా నమ్మకం తగదు. ఆందోళనకు గురి కాగలరు. చిత్తానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల

మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. సాంఘిక కార్యక్ర

వింతలు-విశేషాలు

102 ఏళ్ల కథానాయకుడు

బాల్కాన్సు, స్కాట్లాండ్ చిత్రాలు ముమ్మరంగా నడుస్తున్న తమ లోజిలో ఒక చిత్ర నిర్మాణ సంస్థ తన చిత్రంలో హీరో పాత్రని కనీసం నూరేళ్ళ వయసున్న చిత్రరంగంలో అనుభవంగాని వ్యక్తికి ఇవ్వదలుచుకున్నదంటే ఎవరికీ నమ్మ బుద్ధి కాదు.

అయితే ఇది అక్షరాలా నిజం. ఇటువంటి వ్యక్తికోసం అన్వేషించిన సంస్థ భారత ప్రభుత్వం తాలూకు ఫిల్మ్ డివిజన్ ఈ ఏడాది జనాభా పరిగణన మందలి శత వార్షికోత్సవాల సందర్భంగా ఒక చిత్రాన్ని నిర్మించదలుచుకున్నప్పుడు ఆ చిత్రంలో నాయక పాత్రను పాతికేళ్ళకు పైబడ్డ వ్యక్తికి ఇవ్వదానికి ఫిల్మ్ డివిజన్‌వారు నిశ్చయించారు.

అయితే కేవలం ఈ వ్యక్తి శత వృద్ధుడై సంతమాత్రాన సరిపోదు. ఆ వృద్ధుడిలో కావాలంటే దేశంలో కొరత లేదని జనాభా లెక్కలు లుపుతున్నాయి.

ఆ వ్యక్తి 1872 లోని మొట్ట మొదటి జనాభా లెక్కలలో వున్నవాడై ఉండాలి. ఆపై గడచిన సంవత్సరాలలో జనాభా లెక్కల సేకరణ కార్యక్రమాలను గురించి, ఈ ఏడాది స్వాతంత్ర్య రజతో ఏ సంవత్సర అయినందువల్ల స్వాతంత్ర్యోద్యమం వివిధ దశల గురించి చక్కని చిత్రాన్ని రూపొందించడంలో ఫిల్మ్ డివిజన్‌కు తోడ్పడగలిగినవాడై ఉండాలి.

అటువంటి వ్యక్తి దొరికాడు. ఆయన పేరు నల్లప్పరెడ్డి. చాలా కష్టపడి అన్వేషించి ఆయన్ను కనిపెట్టారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ నల్లప్పరెడ్డి మొట్ట మొదట జనాభా లెక్కలు జరిగినప్పుడు రెండేళ్ళవాడు.

ఈయన్ను కనిపెట్టగానే ఆయనచేత వేషం వేయించడానికి ఒప్పించేందుకు ఫిల్మ్ డివిజన్‌వాళ్ళు బుర్కాలయకోటకు వెళ్ళారు. ఆవూరు చిత్తూరుజిల్లాలోని మదనపల్లికి 20 కిలోమీటర్ల దూరంలో వుంది.

ఈ బృందంలో ఒకరైన శ్రీ నాగరాజ శర్మ శ్రీ నల్లప్పరెడ్డి ఆ చిత్రంలో పాత్ర ధరించడానికి బాగా సరిపోతారని, ఆయనకు చూపు, వినికిడి కూడా చక్కగా వున్నాయని ఆయన తమ అభ్యర్థనకు అంగీకరించడమే గాకుండా నాయిక పాత్రకు 94 ఏళ్ళ శ్రీమతి పంగమ్మరెడ్డిని కూడా ఒప్పించేశారని చెప్పారు.

కార్చిచ్చుల నార్డానికి కృత్రిమ వర్షం

లెనిన్‌గ్రాడ్, (నోవోస్తి) కృత్రిమ వర్షాలను కురిపించగలిగడం ద్వారా కార్చిచ్చులను అర్పివేయడానికి లెనిన్‌గ్రాడ్ ఆటవీశాస్త్రజ్ఞులు పరిపూర్ణ మైనారు. అడవులలో కార్చిచ్చులు ప్రజ్వరిల్లిన ప్రదేశాలకు ప్రత్యేక విమానాలతో వెళ్లి లెడ్ అయొడైడ్‌తో వర్షాలు చేయబడిన జెట్ ఫ్లైరో షెల్స్ ఆ ప్రాంతాకాశంలో వుండే మేఘాలమీద ప్రయోగిస్తారు. ప్రయోగించిన 10—12 నిమిషాలలో అక్కడ కుండపోతగా వర్షం కురుస్తుంది. అలా కురిసే వర్షంయొక్క పరిమాణం ఆ మేఘం యొక్క పైజనుబట్టి దానిలోని నీటిఆవిరిని బట్టి వుంటుంది. ఒక్కొక్కసారిమేఘం 40—60 వేల టన్నుల వర్షం కురవవచ్చు. ఒక మామూలు కార్చిచ్చును అర్పడానికి కదిచాలు.

చర్మవ్యాధులను నయం చేసే తమాకు గుళ్లు

వాక కొండగొర్రెల మంద ఒక ఎత్తయిన పర్యతాన్ని ఎక్కుతోంది. ఆకాశంలో ఆకస్మికంగా ఒక హెలికాప్టరు ప్రత్యక్షమైంది. దానిలోనుంచి గొర్రెల మందమీదికితుపాకి గుళ్లు కురిపించ బడ్డాయి. ఆగుళ్లు అన్నీకూడ గొర్రెలకు తగిలినా అజంతువులకు ఎలాంటి బాధా కలగలేదు. అవి ఒక ప్రత్యేకరకమైన గుళ్లు. గొర్రె శరీరాన్ని తాకగానే ఆవిపేలి, మందులను గొర్రె శరీరంమీద ప్రసరిస్తాయి.

ఉజ్బెకిస్తాన్‌లోని చత్కాల్ రాష్ట్రంలో అడవి జంతువుల చర్మ వ్యాధులనునయం చేయడానికి తలపెట్టిన ఉద్యమం పైనచెప్పిన ఘటనతో ప్రారంభం అయింది. అడవి జంతువులు, ముఖ్యంగా అడ మేకలు, గొర్రెలు రోగాలతో నశించిపోకుండా బ్రతికి వుండేటట్లు తోడ్పడడానికే ఈ ఉద్యమం ప్రారంభించబడింది. అయితే అడవి జంతువులను పట్టుకుని చికిత్స చేయడం సాధ్యపడేపని కాదు. అందుకని రాష్ట్రజ్ఞులు కొత్త పద్ధతిని అవలంబించదలచారు.

ఈ రక్షణ చర్యల ఫలితంగా ఉజ్బెకిస్తాన్‌లో 30 వేల హెక్టారుల ప్రదేశంలో వున్నతమైన అడవి మేకల, గొర్రెల సంఖ్య, గత అయిదేళ్ల కాలంలోనూ రెట్టింపు అయింది. అడవి పందులు, ఇతర జంతువుల సంఖ్య కూడా పెరిగింది.

గీతా దత్ మరణం

ప్రఖ్యాత గురుదత్ భార్య గీతాదత్ తన 41వ ఏట ఆకస్మికమరణం చెందింది. కాలేయానికి సంబంధించిన వ్యాధితో కడుపు నొప్పి అధికమై జులై 17న నర్సింగ్‌హోంలో చేరింది. 20వ రాత్రి గం. 10.15 నిలకు స్వర్గస్థురాలయింది.

ఈమె యింతవరకు 6 వేల పాటలను అనేక భాషల్లో గానం చేసింది. ఈమెకు యిద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

ఆమె చనిపోయిన నాడు, ఏ థియేటర్లో పాటల రికార్డింగ్ జరుగలేదు. ప్రముఖ నటుడు దేవానంద్ తమ షూటింగును రద్దు చేశారు.

చలనచిత్ర వార్తలు

లక్ష్మీ ఆర్ట్స్ తొలిచిత్రం ప్రారంభోత్సవం

ప్రముఖ దర్శక నిర్మాత శ్రీ గిడుతూరి సూర్యం లక్ష్మీ ఆర్ట్స్ పతాకతో నిర్మిస్తున్న తొలి చిత్రం షూటింగ్ ప్రారంభోత్సవం వినస్ స్టూడియోస్‌లో జూలై 16న జరిగింది. చిత్రపరిశ్రమకు చెందిన పెద్దలు పిన్నలు— నటీనటులు పాత్రికేయులు వచ్చారు.

సాంప్రదాయ పూజానంతరం నటులు పద్మశ్రీ ఎన్. టి. రామారావు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రఖ్యాత నిర్మాత శ్రీ త్రివిక్రమరావు క్లాప్ కొట్టారు. దేవుని పటంపై తొలిషాటు చిత్రీకరణతో షూటింగ్ ఆరంభమయింది.

తొలినాటి షెడ్యూలులో పూజావందిరం సెట్‌పై హీరో రామకృష్ణ, రాజశ్రీ, నాగయ్య జేబు గారి పాత్రల్లో నున్నవేళ చిత్రీకరణ గిడుతూరి ప్రతిభన మరోసారి వెల్లడించేలా వుంది. నాలుగురోజులు జరిగిన ఇన్‌డోర్ షూటింగ్‌లో కొందరు నటీనటులపై కొన్ని సన్నివేశాలు చిత్రీకరింపబడినాయి తర్వాత జూలై 31 వరకు అవుట్‌డోర్ షూటింగ్ జరుగుతోంది.

ఆబాలగోపాలాన్ని ఆద్యంతం అకట్టుకుంటే బిగువైన కుతివృత్తంగల (థ్రిల్లింగ్ సెంటిమెంటు) వస్తువు గల ఈ చిత్రంలో— జ్యోతిలక్ష్మి, రామకృష్ణ నాయకీనాయకులు. బాలాంతర జేబిగారి కథలో ఆసాంతం కన్పించే ప్రధాన పాత్రను పోషిస్తోంది.

రాజనాల, నాగయ్య, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, రామదాసు, కె. వి. చలం, మీనాకుమారి, సి. హెచ్. కృష్ణమూర్తి, మోదుకూరి సత్యం, ఆనంద్, శేషగిరిరావు, వస్తాద్ జోసెఫ్ మొదలగువారు సహనటీనటులు.

కథ : గిడుతూరి సూర్యం, మాటలు: దాసరి నారాయణ రావు, పాటలు : కొసరాజు, విజయరత్నం, సంగీతం: ఎస్. హనుమంతరావు, ఫోటోగ్రఫీ : దేవరాజ, నృత్యాలు : నందిరాజు, కూర్పు : కందసామి, అర్టు : భాస్కరరాజు, స్టిల్స్ : ప్రభాకర్, స్టంట్ : భాషా, అసిస్టెంటు డైరెక్టరు : భాస్కర్, అసోసియేట్ డైరెక్టర్ : కేశవరావు, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ జి. పృథ్వీరాజు, నిర్మాత, దర్శకులు : గిడుతూరి సూర్యం, విడుదల : ఆంధ్ర శ్రీ కల్యాణి పిక్చర్స్, నైజాం పి. ఎస్. ఆర్. పిక్చర్స్, వైజాగ్ సముద్ర మూవీస్.

ఎం ఎస్. రెడ్డి యిచ్చిన విందు

సుందరం మూవీస్ తరపున నిర్మాత ఎం. ఎస్. రెడ్డి 'ఊరికి వుపకారి' చిత్ర వివరాలను పాత్రికేయులకు చెప్పడాని కోసం వారి ఆఫీసులో జులై 27న జిహ్వానలరించే విందునిచ్చారు. అదేరోజున వారి చిత్రంలో నాయిక వేషం వేస్తున్న ఆరతిని పరిచయం చేశారు. చిత్రంలో పిక్చరైజు చెయ్యబడిన ఏడు పాటలను రాజ్యలక్ష్మి థియేటర్లో వేసి చూపించారు.

'మల్లమ్మ కథ'లో కృష్ణ — శారద.

చిత్రం దాదాపు పూర్తయిందని, ఒక్క షెడ్యూలు (ఆగస్టు) అయితే, షూటింగు పరిసమాప్తం అవుతుందని రెడ్డి గారు చెప్పారు.

'ఊరికి వుపకారి' నాయకుడి పాత్రలో చలం అద్భుతంగా రాణించారని, దర్శకుడు కె. ఎస్. ఆర్. దాస్ శక్తివంచన లేకుండా చిత్రాన్ని రూపొందించారని, రెడ్డి వెల్లడించారు. చలం ఆరతి జంట చూడ ముచ్చటగా వుంది,

పాత్రికేయులందరూ పాటలను పదేపదే ప్రశంసించారు. దర్శకుడ్డి, నాయికను, నాయకుడ్డి అభినందించారు. శ్రీ రెడ్డికి యీచిత్రం పేరు ప్రఖ్యాతులతో బాటుగా మంచి లాభాలను తెచ్చిపెడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

తారాగణం

'ఊరికి వుపకారి'గా చలం, అతగాడి ప్రేయసిగా ఆరతి, ఆమె తండ్రిగా గుమ్మడి నటిస్తున్నారు. ముఖ్యపాత్రలను అంజలీదేవి, సూర్యకాంతం, రమాప్రభ, కృష్ణంరాజు, నాగయ్య, పద్మనాభం, బాలయ్య, అల్లు రామలింగయ్య, పాక్షి రంగారావు కూడా పోషిస్తున్నారు.

సాంకేతిక వర్గం:

రచన : రాజశ్రీ, సంగీతం : సత్యం, చాయ: అప్పయ్య, ఆర్ట్ : రాజేంద్రకుమార్, ఎడిటింగ్ : బి. గోపాలరావు, విడుదల : విజయ.

తమిళ దేశానికి 22 లక్షలా

స్టుడియో సామగ్రిని విదేశాల నుండి దిగుమతి చేసుకునేందుకు, కేంద్రప్రభుత్వం తమిళనాడుకు 22 లక్షలను మంజూరు చేసింది. ఫిలిం ఫెడరేషన్ సమావేశం కలకత్తాలో జరిగినప్పుడు, యీ నిజం బయటపడింది.

భారతదేశంలో బొంబాయికి 22 లక్షలు, మద్రాసుకు 22 లక్షలు, కలకత్తాకు 6 లక్షలు యివ్వబడుతుందట.

మరి హైద్రాబాదు సంగతిని ఎవరు చూస్తారు?

నటికి డిమాండ్

జరూరత్ చిత్రంలో బాత్‌రూం దృశ్యములో ఒకానిక నటించింది. ఆమె పేరు రజినిగంధా. ఇప్పుడామెకు మంచిపాత్రలను యివడానికి నిర్మాతలు ముందు కొస్తున్నారు.

సెక్స్‌లేని చిత్రమా

బి. ఆర్. ఇషరా డైరెక్ట్ చేస్తున్న చిత్రంలో సెక్స్ లేనే లేదట. ఈ చిత్రం పేరు 'ఏక్ సఫర్ అమితాబ్' జయభాదురి ముఖ్యపాత్రధారులు.

'చేతనా, జరూరత్' లను అందించిన యిలా చెయ్యడం న్యాయమా?!

అరోరాకి విరోధం

హిందీ నటుడు విజయ్ అరోరా ప్రస్తుతం అనేక చిత్రాల్లో, కథానాయకుడిగా నటిస్తున్నాడు. అతడి ప్రగతికి చాలామంది ఆసూయ పడుతున్నారు. ఎవరి అదృష్టాన్ని ఎవరు పాడు చెయ్యగలరు?

—శ్రీనివాస్



'నిజం నిరూపిస్తా'లో కృష్ణ—విజయలలిత.

సుప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ బి. పి. పాల్

సుప్రసిద్ధ శాస్త్రజ్ఞులను జపాన్ ఏకాడమీ వారు గౌరవించడం పరిపాటిగానున్నది గడచిన జూన్ నెలలో సుప్రసిద్ధ భారతీయ వ్యవసాయ శాస్త్రజ్ఞుడు డాక్టర్ బి. పి. పాల్‌ను, అమెరికాకు చెందిన ప్రసిద్ధ జీవ రసాయనిక శాస్త్రవేత్త డాక్టర్ వెండెల్ ఎమ్. స్టాన్లీ (నోబుల్ బహుమాన గ్రహీత) డైరెక్టర్ వైరస్ లేబొరేటరీ కాలిఫోర్నియా విశ్వ విద్యాలయము వి తమ కాడమీ గౌరవ సభ్యులుగా ఎన్నుకొనినది.

అనంఖ్యాకమైన బహుమానములను, గౌరవ బిరుదులను పొందిన డాక్టర్ పాల్‌కు 1968 లో పద్మభూషన్ బిరుదు ప్రదానము చేయబడినది. డాక్టర్ పాల్ 1968 ఆగస్టులో జపాన్‌లో జరిగిన 12వ ఇంటర్నేషనల్ కాంగ్రెస్ ఆఫ్ జెనెటిక్సుకు ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడినారు.

డాక్టర్ బి. పి. పాల్.

తెలుళ్లకు తట్టుకొనగలిగే గోధుమ రకములను సృష్టించుటలో డాక్టర్ పాల్ కృషి అపూర్వమైనది. ఇటువంటి గోధుమ రకములను డాక్టర్ పాల్ ప్రవేశపెట్టారు. వీటిలో న్యూ పూసా 809 రకము గోధుమ వంగడములలో ఒక నూతన శకాన్ని ప్రవేశపెట్టినదని చెప్పవచ్చును. ఒక విప్లవాత్మక కార్యక్రమము ప్రకారము సృష్టించిన గోధుమరకములలో ప్రపంచములో ఇది మొదటిది. డాక్టర్ పాల్, ఆయన సహచరులు సృష్టించిన మేలి రకపు గోధుమ వంగడములు భారతదేశములో విస్తృతముగా పండించబడుతున్నాయి.

62 సంవత్సరముల వయస్సు గల డాక్టర్ పాల్ బంగాళాదుంపలు, పొగాకు పై కూడా పరిశోధన చేశారు. సంకర జాతి మొక్కలపై ఈయన విస్తృతమైన పరిశోధన కొనసాగించారు.

రకరకాల బోగన్ విలియాలు, గులాబీలు ఈయన పెంచారు. సుమారు 500 రకముల గులాబీలను సృష్టి చేసి, సుమారు 25 రకాలను పేర్లు కూడా పెట్టారు. ఢిల్లీ ప్రిన్సెస్, సెల్స్టియల్ స్టార్, డాక్టర్ హోమీ భాభా, వీటిలో కొన్ని రోజు ఇన్ఇండియా అనే గ్రంథం గులాబీలపై అయిన పేపరుకు తగిన చిత్రం. ఆయన సుమారు 140 శాస్త్రీయ వ్యాసాలను ప్రచురించారు.

భారత వ్యవసాయ, పరిశోధన సంస్థ అత్యంత ప్రధానమైన జాతీయ సంస్థగా రూపొందించుటకు డాక్టర్ పాల్ డైరెక్టరుగా వుండగా 1965 నాటికి 17 విభాగములుగా వృద్ధి చెందినది. ఢిల్లీ పరిసర గ్రామాలలోని రైతులు ఈ సంస్థ పరిశోధనా ఫలితాల ద్వారా లాభము పొందునట్లు విస్తరణ కార్యక్రమములను ప్రోత్సహించిన వారిలో డాక్టర్ పాల్ ముఖ్యము.

డాక్టర్ పాల్ అనేక అంతర్జాతీయ గోష్ఠులలో భారత ప్రతినిధిగా పాల్గొన్నారు. 1954లో పారిస్ లో జరిగిన అంతర్జాతీయ బోటానికల్ కాంగ్రెసుకు భారతీయ ప్రతినిధి వర్గ నాయకులుగా పాల్గొన్నారు, 1956లో జపాన్‌లో జరిగిన ఇంటర్నేషనల్ జెనెటిక్సు సింపోసియాకు ప్రభుత్వము తరపున భారత ప్రతినిధిగా వెళ్లారు. 1964లో న్యూఢిల్లీలో జరిగిన కామన్‌వెల్త్ సైంటిఫిక్ కమిటీలో భారత ప్రతినిధి వర్గ సభ్యులుగా పాల్గొన్నారు. అమెరికాలోని వ్యవసాయ రంగపు ప్రగతిని గురించి అధ్యయనము చేయుటకై, రెండు సంవత్సరముల క్రితము డాక్టర్ పాల్ అమెరికా వెళ్ళారు. ఈయన ఫిలిప్పైన్స్‌లోని లాస్ బానోస్‌లో గల అంతర్జాతీయ పరిశోధనా సంస్థ పాలక వర్గ సభ్యులు. డాక్టర్ పాల్ ఇటీవలనే ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీగా ఎన్నుకొనబడినారు.

— ఐ. పి. ఎ. ఆర్.)

తామలపాకు సాహిత్యం

తాంబూలపాకు వుంది అది తీగ. ఎక్కడ తొడుగుతుంది. ఆ ఆకు వేసుకుంటే కొంత కారంగా వున్నట్లు అనిపిస్తుంది. అందులో మాదక ద్రవ్య లక్షణాలు గూడా వున్నాయి. అది పళ్లను పాడు చేస్తుంది. నోరు పండు ఎర్రబడేట్లు చేస్తుంది. ఇప్పుడు ఈ తామలపాకు పాశ్చాత్య దేశాలకు గూడా ఎక్కుతుందా అన్న విషయం గూడా వుంది.

బర్మాలో దీనిని కున్యార్ అంటారు. టుంది. శరీరానికి విశ్రాంతి అభిస్తుంది. అంటారు. తాంబూల పదార్థాలు మనస్సుకు ఆనందం కలుగుతున్నట్లు, ఒక భారతదేశంలో పాన్ అంటారు. తాంబూల పదార్థాలు మనస్సుకు ఆనందం కలుగుతున్నట్లు, ఒక సభ్యత వ్యాపించిన వేరు వేరు దేశాలలో అనుభవం కలుగుతుంది.

దీనికి వేరు వేరు పేర్లు వున్నాయి.

ఈ 0 వ శతాబ్దపు పద్ధతులు అనేకం వచ్చి, సంప్రదాయసిద్ధమైన జీవిత మార్గాలను నవాలు చేస్తూ వున్నాయి. ఆటువంటి సవాళ్ళకు తాంబూల సేవనం ఎదిరించి నిలిచే శక్తిని ఆ జనానికి ప్రసాదిస్తున్నట్లు, కనిపిస్తుంది.

డాగన్ నాత్‌షిన్ తన పుస్తకంలో, తాంబూల సేవనం గురించి అత్యంతము వస్తునిష్ఠంగా విశ్లేషించారు.

బర్మాలో తాంబూల సేవనాన్ని గురించి పండితులు వెల్లడించి వున్న అభిప్రాయాల గురించి ఆయన ఈ గ్రంథంలో సమీక్ష చేశారు. అనుకూల, ప్రతికూల విషయాలన్నింటిని సుష్ఠుగా పరిశీలించారు.

ఆయన ఈ సభ్యతను గురించి పిండే కృతంగా అర్థాన్ని తేల్చి చెప్పేది ఇట్లా వుందనిపిస్తుంది: ఆసియా ఖండపు జన జీవితంలో ఈ తాంబూల సేవన సభ్యత ఎప్పటి నుంచో పాతుకుపోయింది. తాంబూలం అలవాటు ఆసియా ఖండంలో ప్రతి ఒకరా దేశం యొక్క జాతీయ జీవనంలోనికి పడుగుపేక లాగా అల్లి వేయబడింది.

ఇప్పుడు అధునాతనమైన సభ్యతలు అని వచ్చి మీద పడుతున్నప్పటికీ, మారు మూల గ్రామాలకు కూడా ఈ కొత్త సభ్యతలు ఎక్కుతూ వున్నప్పటికీ, అవి తాంబూల సేవనాన్ని జయించ లేకుండా వున్నాయి.

తాంబూల సేవనం యొక్క ప్రభావం ఏదో అయస్కాంత శక్తి లాగా కనిపిస్తుంది. తాంబూల సేవనం చేసే వారిని తామలపాకు అయస్కాంత శక్తి లాగా ఆకర్షిస్తూ వుంటుందన్నమాట.

తాంబూలం వేసుకుంటే మనస్సుకు శరీరానికి కూడా ఎంతో ఆహ్లాదంగా వుంటాయి. కొన్ని కరండాలు తామలపాకు ఆకారంలో వుండి హృదయకోశాలు పరచినటు కనిపిస్తాయి. కొన్ని వక్కలు వేసుకొనే పెట్టెలు వున్నాయి.

ఉత్సవాల సందర్భాల్లో, పండగల్లో అతిథులకు తాంబూలం ఇవ్వడం పురాతన కాలంలో ఎటా సముదాచారమో ఇప్పుడు కూడా అట్లాగే సముదాచారంగా వుంది.

సంపన్నులు తాంబూలం ఇచ్చినప్పుడు అది ఒక పెద్ద గౌరవంగా భావించబడుతూవుంది.

బర్మా సాహిత్య పితామహుడు సాగే తన ఒక గ్రంథంలో తామలపాకు విషయం ప్రస్తావించి వున్నాడు. ఆ పుస్తకాన్ని కాప్టెన్ రాడ్జర్స్ వ్రాశారు. దానిని సాగే తర్జుమా చేశారు. అందులో ఈ తామలపాకు విషయం వుంది.

ఇది 19 వ శతాబ్దం నాటి విషయం. రాడ్జర్స్ ఒక ఇంగ్లీషు వర్తకుడు. ఆయన మాండలేలో బాగ్యిడా మహారాజు యొక్క దర్బారుకు వెళ్ళాడు. ఆ మహారాజుకు, మహారాణికి ఎన్నో బహుమానాలు తెచ్చి సమర్పించారు. మహారాణి వారు చాలా సంతోషించారు. తమ చేతులతో తామలపాకులు చుట్టి కాప్టెన్ రాడ్జర్‌కు ఇచ్చారు.

ఆ కాప్టెన్‌కు తాంబూలం ఏదో విధంగా వుంది. అయినా మహారాణి వారికి ఎక్కువ ఎక్కువ సలాములు చేసి, ఆ తాంబూలాన్ని జేబులో వేసుకున్నాడు. దర్బారులో అంతా నవ్వారు. మహారాణి వారు తాంబూల కరండాన్ని దర్బారులో అందరికీ ఇచ్చే ఏర్పాటు చేశారు.

ఆ తర్వాత ఎప్పుడో కాప్టెన్ రాడ్జర్స్ ఈ విషయాన్ని గురించి వ్రాస్తూ, తన దగ్గర దాకా తాంబూల కరండం రాకముందే మహారాణివారు దాన్ని తిరిగి తెప్పించేశారని తనకు ఎంతో బరువు తగ్గినట్లైందని చెప్పుకున్నాడు.

భారతదేశం ఆయుర్వేదంలో తామలపాకుకు వున్న వైద్య లక్షణాలు ఎన్నో చెప్పబడి వున్నాయి.

అదేవిధంగా బర్మాలో వస్తుగుణ దీపికలో కూడా తాంబూలం యొక్క ప్రశస్త లక్షణాలు నివరింపబడి వున్నాయి.

అధునాతన వైద్యులు ఆ గ్రంథాలలో తామలపాకును వక్కను గురించి చెప్పబడి వున్న లక్షణాలపై పరిశోధనలు జరపారు. వారి పరిశోధనలు నిజమే తేలింది.

ఇప్పుడు వక్కను, వక్కలోనూ కూడా సాంకేతికమైన పద్ధతులు పరిశోధనలో తేలినవి.

కొత్త నాయిక ఆరతి

నిర్మాత, ఛాయాగ్రాహకుడు, దర్శకుడు

'నిజం నిరూపిస్తా' చిత్రం ఆగస్టు 4న ఆంధ్రదేశమంతటా విడుదలవుతుంది. ఈ చిత్రాన్ని జానకీరాం నిర్మించారు. నిర్మాత, దర్శకత్వం, ఛాయాగ్రహణం బాధ్యతలను నిర్వహించారు. మూడు పాటల బాధ్యతలను చేపట్టిన జానకీరాం గూరి ఆంధ్రపత్రికి చదువరులకు తెలుపవలసిన ధర్మంనాకుంది. జానకీరాం జూలై 27న కర్నూలు స్టుడియోలో కలిసి, కొన్ని వివరాలను సేకరించాను.

ప్ర: మీరు ఎక్కడ పుట్టారు?

జ: నెల్లూరు జిల్లాలోని గూడూరులో పుట్టాను.

ప్ర: ఎంతవరకు చదువుకున్నారు?

జ: వి. ఆర్. కాలేజీ, నెల్లూరులో ఇంటర్ చదివాను చదువుపై యింటరెస్టు లేక మానేశాను.

కెమెరా పిచ్చి

ప్ర: చదువుపై ఆసక్తి లేదంటున్నారే. మరేదయినా చెయ్యదలిచారా?

జ: నాకు పడేండ్ల ప్రాయంనుంచీ మా బంధువు ఒకాయన కెమెరాతో నన్నూ బొమ్మలు తీశారు. అప్పట్నుండి నాకు ఫోటోగ్రఫీ మీద ఆసక్తి పెరిగింది.

హెచ్. ఎం. రెడ్డి శిష్యరికం

ప్ర: ఇంటర్ తర్వాత ఏంచేశారు?

జ: స్వర్గీయ హెచ్. ఎం. రెడ్డిగారివద్ద కెమరాశాఖలో అప్రెంటిస్‌గా చేరాను. అప్పుడే రాజనాల, కాంతారావుగార్లతో నాకు పరిచయం యేర్పడింది.

ప్ర: ఎంతకాలం శిక్షణ పొందారు?

జ: అయిదారేండ్లు అనుకుంటాను.

ప్ర: మీరు ఛాయాగ్రహణ దర్శకత్వం నెరపిన మొదటి తెలుగు చిత్రం ఏది?

జ: 'యమలోకపు గూడచారి' తర్వాతి చిత్రం సవతికొడుకు.

కన్నడ చిత్రాలే అధికం

ప్ర: మీరు పరభాషా చిత్రాలకు ఛాయాగ్రాహకునిగా పని చేశారా?

జ: నేను ఎక్కువగా కన్నడ చిత్రాలకు పని చేశాను. షుమారు 30 చిత్రాలకు నేను ఛాయాగ్రాహకుడ్డి.

ప్ర: మీరు దర్శకునిగా పనిచేసిన తొలి చిత్రం?

జ: కన్నడంలో 'పుణ్యపురుష'కి డైరెక్షన్ చేపట్టాను. ఆచిత్రం అర్థికంగా దెబ్బ తిన్నది. రెండవ చిత్రం 'కాపిద్రి కైలాస' ఈ చిత్రంలో వాణిశ్రీ, రాజకుమార్, ఉదయకుమార్ నటించారు. నాకు పేరుతో బాటు, నిర్మాతకి డబ్బును ఆర్జించి పెట్టింది.

ప్ర: మీరు తెలుగు రంగంలోకి ఎలా ప్రవేశించారు.

జ: కన్నడ హీరో రాజకుమార్‌గారి కాల్ షీట్లు దొరకనందువల్ల, స్నేహితుల ప్రోద్బలం వల్ల, తెలుగు చిత్రనిర్మాణానికి పూనుకుమించాను.

ప్ర: 'నిజం నిరూపిస్తా' చిత్రం గూర్చి మీ అభిప్రాయం?

జ: అభిప్రాయం చెప్పవలసినది ఆంధ్ర ప్రేక్షకులు. నాకు యీ చిత్రంలో నటీనటులు అందరూ పూర్తిగా సహకరించి, సకాలంలో షూటింగు గావడానికి దోహదం చేశారు. ముఖ్యంగా హీరో కృష్ణ పడేసిరోజులు చొప్పున యిచ్చి, బాగా సహకరించారు.

మంచి, మర్యాద తెలిసిన పంపిణీ దారుడు

ప్ర: మీ పంపిణీ దారులను గూర్చి ఏమయినా చెప్పగలరా?

జ: భగవదనుగ్రహమో లేక నా అదృష్టమో నాకు లక్ష్మీ ఫిలింపంపిణీ దారులుగా దొరికారు. ఈ సంస్థ మేనేజింగ్ పార్టనర్ శ్రీ శివరామ కృష్ణయ్య మంచి, మర్యాదలు తెలిసిన వ్యక్తి. మేము కలిసింది ఉదయం 9 గంటలకు. వ్యాపార ఒప్పందం 12 గంటలకల్లా పూర్తి చేసుకున్నాము.

లక్ష్మీ ఫిలిం పంపిణీ స్థయ్యగారు ఆదుకోకపోతే, నేను చాలా బాధకు గురి కావలసి వచ్చేది. బాబూమూవీస్ అధినేత ఏ. వీ. సుబ్బారావు గారి అండదండలతో మొదటికాసి అడుగు నేనే భరించాను.

ప్ర: మీరు రాజేష్ ఖన్నాతో హిందీచిత్రం తీస్తారట. నిజమేనా?

జ: నిజమే. ఆయనతో మాట్లాడడం, ఒప్పందం వరకు జరిగింది. ఆయనకేటు అప్పటికి యిప్పటికి చాలా వ్యత్యాసంవుంది. సాధారణంగా ముంతాజును సంప్రదించాము, రాజేష్ కోసం గత సంవత్సరం యిదే రోజుల్లో యూరప్, రోమ్ నగరాల్లో పర్యటించాను. గతసంవత్సరం ఎంత సుఖసంతోషాలను అనుభవించానో యీ సంవత్సరం అదే రోజుల్లో నానా యిబ్బందులకు గురిఅయ్యాను. లక్ష్మీ ఫిలింస్ వారి మేలు నేను ఎన్నటికీ మరువను. వారే లేకపోతే నాచిత్రాన్ని నేనే విడుదల చెయ్యాల్సిన పరిస్థితి యేర్పడి వుండేది. థియేటర్లు యిప్పుడు మంచివి దొరికాయి. చిత్రాన్ని బాగా ఆడించేదమ్ము లక్ష్మీసంస్థకు వున్నట్టుగా మరెవ్వరికీలేదు.

సంపూర్ణ హాస్యచిత్రం

ప్ర: మీ తర్వాతి చిత్రం ఎప్పుడు ప్రారంభిస్తారు?

జ: కథ సిద్ధంగా వుంది. సంపూర్ణ హాస్య చిత్రం నిర్మించాలనివుంది. తెలుగులోని ప్రముఖ హాస్యనటీ, నటులందరూ వుంటారు. నవంబరులో షూటింగు ప్రారంభించాలనుకుంటున్నాను.

కన్నడంలో రాజకుమార్‌తో ఒకచిత్రాన్ని త్వరలో ప్రారంభిస్తాను.

ప్ర: హిందీ నిర్మాణం డ్రాప్‌చేసుకున్నారా?

జ: ఖర్చుతో నిర్మించడం కష్టం. 5లక్షలాలు తీసుకునే వ్యక్తులు 15 వరకు అడుగుతుంటే, హిందీ సినిమాను ఎలా తీయడం?

తెలుగులో ఒక చక్కటి కుటుంబ యితివృత్తాన్ని ఒక టాప్ హీరోతో నిర్మించాలనుకుంటున్నాను.

ఇంటర్ వ్యూ—శ్రీనివాస్.

యుద్ధ కథా చిత్రాలు తీయటం మన దేశంలో చాలా కష్టం'

—'ఆంఖే' లల్‌కార్‌లు తీసిన రామానంద్ సాగర్

లల్‌కార్ హిందీ చిత్రం తీసిన ప్రఖ్యాత దర్శకుడు, నిర్మాత, రచయిత రామానంద్ సాగర్, భారతదేశంలో యుద్ధ కథా చిత్రాలు తీయటం చాలా కష్టమైనదిగా భావిస్తున్నాడు. ఇటీవల ఆయన విజయవాడ మనోరమలో పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పాల్గొంటూ, మొదటిది మన దేశంలో యుద్ధానికి తగిన వాతావరణం ఒకటేలేదు. రెండవది ప్రాంతీయాభిమానాలు జాస్తి కావటంతో, కొండ జాతులనుంచి రాష్ట్ర వాసులదాకా ఎవరి మనసులు నొప్పించకూడదు. ఉదాహరణకు లల్‌కార్ తీసుకొండి అని, అందులో తాను ఎదుర్కొన్న యిబ్బందులు వివరించాడు. లల్‌కార్ చిత్రంలో ఒక కొండ జాతిని చూపించాడు. ఇది నాగాజాతి అస్సామి తెగయా, బర్మీయ తెగయా? ఏ ప్రాంత మన్నా ఆ ప్రాంతీయ వాసులు వెంటనే ప్రొటెస్టు చేస్తారు. అని — అదేవిధంగా హిందీ చిత్రాలలో అన్ని రాష్ట్రాలకు సమీ సంలోగల సంప్రదాయాలనే చూపించాల్సి వస్తున్నది అని ఆయన అన్నాడు.

రామానందసాగర్ ఉద్దేశంలో ముప్పుందు సినిమాలు రాజకీయాలకు, ప్రభుత్వ విధానాలకు దేశంలో వస్తున్న సామాజిక మార్పులకు అతీతంగా వుండలేవు. ఏదో ఒక ఆదర్శాన్ని పెట్టుకు కంకణబద్ధమైన సేవ చేయవలసిందే.

ఈ గోష్ఠిని లల్‌కార్ హిందీ చిత్రం తెనుగుదేశంలో విడుదల చేసిన విజయలక్ష్మీ పంపిణీదారులు ఏర్పాటు చేశారు. సంస్థ అధినేత అప్పారావు స్వాగతంతో ప్రారంభమై యీ సమావేశంలో కొన్ని

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

గవర్నమెంటు పరీక్షలు

రిజిస్ట్రేషన్ పరీక్షలు—మే 1972

తేది 15-5-1972 (ఏ 25) న జరిగిన వర్క్షాప్ నేట్ ఆఫీసర్లకు పార్ట్ I చెందిన అకౌంట్ పేపర్

ఈ క్రింద తెలుపబడిన రిజిస్టర్డ్ నెంబర్లుగల అభ్యర్థులు పైన తెలుపబడిన పరీక్ష యందు తాత్కాలికముగా ఉత్తీర్ణులైనట్లు ప్రకటింపడమైనది.

రిజిస్టర్ నెంబర్లు :

98 105 106 107 108
109 114 115 125 129 131
151 152 155 160 601 602
610 616 617 626 627 630
634 637 651 661 672 682
693 694 695 697 698 701
702 703 709 712 717 722
727 732 733 735 737 746
754 757 769 773 779
781 782 785 790 792
793 794 797 799 804
809 810 813 819 822
826—ఏ 829 833 834 836
837 839 843 847 849 851
852 855 866 872 874 877
886 892 909 911 919 933
937 962 967 978 980 1011
1036 1037 1039 1048
1053 1070 1073 1081
1085 1089 1090 1091
1095 1096 1098 1102
1108 1110 1112 1113
1132 1134 1138 1148
1150 1154 1155 1159
1160 1169 1172 1173
1180 1181 1186 1188
1189 1195 1198 1206
1207 1208 1214 1218
1223 1228 1230 1233
1234 1235 1236 1239
1240 1243 1245 1249
1250 1253 1254 1255
1256 1257 1258 1260
1261 1262 1263 1264
1265 1267 1270 1271
1274 1275 1276 1277
1278 1279 1280 1281
1283 1286 1287 1292
1295 1299 1300 1303
1306 1308 1310 1317
1319 1320 1323 1382
1333 1335 1336 [illegible]87
1338 1339 1340 [illegible]42
1344 1345 1349 [illegible]54
1355 1356 1361 [illegible]65
1367 1373 1376 1381
1388 1389 1392 1393
1394 1402 1403 1404
1413 1415 1416 1417
1424 1428 1434 1438
1444 1445 1448 1456
1466 1470 1476 1478
1482 1485 1489 1499
1508 1510 1519 1524
1526 1527 1551 1556
1559 1562 1563 1564
1570 2142 2148 2154
2155 2158 2160 2162
2165 2168 2173 2181
2183 2184 2194 2209
2210 2218 2228 2230
2234 2235 2238 2242
2514 2515 2517 2518
2519 2520 2528 2532
2534 2535 2536 2537
2539 2541 2542 2543
2547 2549 2557 2563
2574 2580 2590 2598
2601 2612 2614 2616
2623 2624 2642 2643
2644 2645 2658 2651
2655 2656 2658 2660
2666 2669 2670 2671
2675 [illegible] 2683
2684 2688 2689 2687
2690 2692 2701 2704
2705 2706 2708 2712
2977 2978 2992 2995
3007 3008 3009 3012
3013 3020 3021 3024
3025 3027 3030 3033
3040 3048 3053 3055
3058 3063 3065 3068
3069 3071 3073 3074
3075 3076 3077 3079
3097 3106 3115 3118
3124 3127 3132 3133
3138 3139 3140 3141
3144 3149 3158 3164
3168 3171 3178 3184
3187 3191 3193 3195
మరియు 3203.

గమనిక :— ఈ దిగువ రిజిస్టర్డు నంబర్లు గల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటింపబడును :—

130 947 971 990 1002
1012 1040 1078 1212
1412 1414 1489 1504
1588 మరియు 2673.

కాకినాడ, మచిలీపట్నం కేంద్రం అభ్యర్థుల ఫలితాలు త్వరలో ప్రకటింపబడును.

వరదల వల్ల రు. 11 కోట్ల నష్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 1: ఈ సంవత్సరం వరదల వల్ల రు. 11 కోట్ల మేరకు నష్టం సంభవించిందని అంచనా. లోక్‌సభకు ఇరిగేషన్ విద్యుత్ శాఖల ఉపమంత్రి సమర్పించిన సమాచారం వల్ల పై విషయం తెలుస్తున్నది.

అస్సాంలో దాదాపు ఏడు కోట్ల రూపాయల మేరకు నష్టం వాటిల్లింది. కేరళలో రు. 3.5 కోట్ల నష్టం వచ్చింది. పంటల నష్టం ఎక్కువగా సంభవించింది.

అస్సాం, కేరళలో జననష్టం 74 అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గవర్నమెంటు పరీక్షలు

తేది 15—5—1972 : జరిగిన అకౌంట్ టెస్ట్ ఫాస్ట్ వర్క్షాప్ నేట్ ఆఫీసర్స్ పార్ట్ I

పైన తెలుపబడిన పరీక్ష యందు యీ క్రింద తెలుపబడిన రిజిస్టరు నెంబర్లుగల అభ్యర్థులు తాత్కాలికముగా ఉత్తీర్ణులైనట్లు ప్రకటింపడమైనది.

రిజిస్టరు నెంబరు

1705 1709 1712 1713
1724 1729 1737 1743 1745
1747 1748 1751 1758 1766
1771 1774 1775 1783 1784
1792 1803 1824 1825 1827
1839 1831 1832 1834 1836
1843 1857 1859 2412 2413
2419 2420 2435—ఏ 2447
2497.

తేది 13—5—1972 జరిగిన అకౌంట్ టెస్ట్ ఫాస్ట్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్లు

ఈ క్రింద తెలుపబడిన రిజిస్టర్డ్ నెంబరు గల అభ్యర్థులు పైన తెలుపబడిన పరీక్ష యందు తాత్కాలికముగా ఉత్తీర్ణులైనట్లు ప్రకటింపడమైనది.

రిజిస్టర్ నెంబర్లు:

15031 15033 15050 15130
15133 15135 15138 15151
15232—ఏ 15254 15236
15240 15242 15246 15251
15318 15319 15322 15323
15328 15329 15332 15336
15338 15340 15343 15345
15348 15349 15350 15351
15353 15449 15450 15457
15460 15461 15465 15467
15469 15470 15471 15472
15476 15478 15482 15485
15492 15497 15498 15087
16090 16091 16092 16094
16096 16104 16111 16112
16114—ఏ 16115 16116
16117 16126 16131 16133
16136 16137 16140 16143
16145 16148 16150 16153
16154 16155 16158 16160
16162 16163 16164 16172
16173 16176 16177 16180
16182 16189 16190 16197
16200 16203 16204 16205
16207 16209 16213 16214
16217 16218 16219 16221
16394 16395 16396 16399
16400 16407 16410 16411
16413 16414 16416 16418
16418—ఏ 16423 16424
16424—ఏ 16430 16431
16432 16434 16658 16659
16661 16666 16666—ఏ
16670 16674 16675
16676 16678 16679 16680
16681 16682 16688 16689
16691 16691— 16850
16831 16832 16834 16835
16837 16838 16840 16841
16976 16977 16978 16979
16979 ఏ 16982 16986
16989 16992 16993 16994
16995 16996 16998 16999
17000 17003 17006 17111
17112 17115 17126 17131
17132 17133 17327 17332
17338 17344 17348 17349
17354 17356 17357 17359
17360 17365 17366 17367
17368 17540 17543 17544
17548 17549 17550 17551
17553 17554 17555 17556
17630 17631 17633 17635
17638 17640 17642 17644
17645 17648 17649 17651
17655 17658 17661 17662
17666 17677 17681 17682
17683 17684 17755 17756
17757 17758 17768 17772
17833 17882 17884 17889
17890 18005 18167 18243
18244 18245 18251 18253
18254 18256 18258 18260
18263 18264 18265 18268
18270 18273 18278 18347
18348 18351 18354 18355
18357 18358 18360 18364
18367 18368 18371 18373
18374 18376 18377 18378
18379 18566 18573 18600
18603 18604 18609 18610
18612 18614
గమనిక: 16159 16397 16446
16673 16839 1711 1864
మరియు 18561 రిజిస్టర్డు నెంబర్లు గల అభ్యర్థుల ఫలితములు తరువాత ప్రకటింపబడును.

మా ఢిల్లీలో జరిపిన సభలో మండలి సభాపతి [illegible] ప్రసంగించారు. వెంట ఉన్నారు, గనులమంత్రి శ్రీ మోహన్‌కుమారమంగళం [illegible] సమాచారాన్ని ప్రచారం చేస్తారు.

అస్సాం బీహార్, పశ్చిమబెంగాల్‌లో వరదలలో 90 మంది మృతి

రవాణా సౌకర్యాలకు పెద్ద విఘాతం: రాష్ట్ర ప్రభుత్వాలచే సహాయ కార్యక్రమాల నిర్వహణ

కలకత్తా, ఆగస్టు 1 : అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో సంభవించిన వరదల వల్ల తీవ్రనష్టం సంభవించినట్టు, పెక్కుమంది మరణించినట్టు ఆయా రాష్ట్రాల రాజధానుల నుంచి అందిన వార్తలు తెలుపుతున్నవి.

ఈ మూడు రాష్ట్రాలలోను వరదలలో మరణించిన వారి సంఖ్య 90 కి పెరిగినట్టు తాజావార్తలు తెలుపుతున్నవి.

అస్సాం లోయలో బ్రహ్మపుత్ర దాని ఉపనదులకు సంభవించిన వరదలలో 55 మంది మరణించినట్టు గత రాత్రి షిల్లాంగ్‌లో అధికారయంత్రంగా తెలియవచ్చింది. ఇంతవరకు 40 మంది మృతదేహాలు దొరికినట్టు అధికారులు చెప్పారు.

నిన్న ఎగువ అస్సాంలోని లఖింపూర్ జిల్లాలోని ధెమాజి సబ్‌డివిజన్‌లో వరదలలో చిక్కుకొని పోయిన ప్రజలకు ఐ. ఎ. ఎస్. హెలికాప్టర్లు ఆహారం పొట్లాలు జారివిడిచినవి.

బంగ్లాదేశ్‌కు సరిహద్దులో దిగువ అస్సాంలోని గోల్పారా జిల్లాలో దుర్బలమైన బ్రహ్మపుత్ర నది నీటి మట్టం నిన్న సాయంత్రం 4 గంటలకు ప్రమాద స్థాయికి 118 సెంటి మీటర్లు ఎక్కువ వున్నది.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే మరి ముగ్గురు మంత్రులు కలిసి నేడు వరద ప్రాంతాలను సందర్శిస్తున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరదలవల్ల 1150 వేల మందికి పైగా దెబ్బ తిన్నారు.

ఉత్తర బీహార్‌లో ఒక ఘోరతుఫాను సంగతా నదుల నీటి మట్టం శీఘ్రగతిని పెరుగుతున్నట్టు వార్తలు అందినవి.

గంగానది నీటి మట్టం పాట్నానుంచిభాగల్పూర్ వరకు దిగువ ప్రవాహంలో పెరుగుతున్నది కాని, అలహాబాద్ నుంచి పాట్నా వరకు ఎగువ ప్రవాహంలో నిలకడగా వున్నది.

కమ్లా—బాలాన్ నదీ నీటి మటం జైనీగర్‌వద్ద (దర్భంగా జిల్లా) ప్రమాద స్థాయికి 34 సెంటిమీటర్లు ఎక్కువగా వున్నది. రూంజా పూర్వార్ వద్ద ప్రమాద స్థాయికి 40 సెంటిమీటర్లు ఎక్కువగా ఉన్నది. ఈ నది నీటిమట్టం ఇంకా శీఘ్రగతిని పెరుగుతున్నది.

నిర్మాహివద్ద మొన్న తగ్గిన కోసినది నీటిమట్టం నిన్న మళ్లీ పెరగడం ప్రారంభించింది. నిన్న మధ్యాహ్నం 2 గంటలకు ఈ నది నీటిమట్టం ప్రమాద స్థాయికి 8 సెంటిమీటర్లు ఎక్కువగా ఉన్నది.

దక్షిణ బీహార్‌లో వార్దాపు జిల్లాలో జిన్నా వద్ద సోనె నది నీటిమట్టం గంటకు ఒక సెంటిమీటర్ చొప్పున పెరుగుతున్నది.

కామరూపీ, గోల్పారా జిల్లాలలో జాతీయ రహదారిపై కొన్ని అడుగుల నీరు నిలచివున్న కారణంగా నిన్న రెండవరోజుగా అస్సాంకు, దేశంలోని మిగతా ప్రాంతాలతో రోడ్డు కమ్యూనికేషను, పూర్తిగా నిలచిపోయినవి. లఖింపూర్, దర్బాంగ్, గోల్పారా, కామరూప్ జిల్లాలలో కూడా పెక్కుప్రాంతాలలో రైలు, రోడ్డు కమ్యూనికేషన్లు నిలచిపోయినవి.

ఎగువ అస్సాం, దిగువ అస్సాంల మధ్య రోడ్డు ఒక కమ్యూనికేషను విచ్ఛిన్నం కావడంతో నిన్న మూడవ రోజుగా ధెమాజీ సబ్‌డివిజను, ధల్యామున్నా, మోల్పారాప్రాంతాలూ మిగతా ప్రాంతాలతో సంబంధం లేకుండా పోయినవి. నౌగాంగ్ జిల్లాలో పెక్కు రోడ్లు మునిగిపోయి, వేలాదిమంది సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ల వలసివచ్చింది.

బ్రహ్మపుత్ర దాని ఉపనదుల నీటిమట్టం ఎగువ అస్సాంలో కొద్దిగా తగ్గినా, దిగువ అస్సాంలో ఆకస్మికంగా పెరిగింది. ఒక్క గోల్పారా జిల్లాలోనే వరదలవల్ల 800 గ్రామాలు దెబ్బతినడం కాని, కొట్టుకుపోవడంగాని జరిగింది. పౌర, సైనికాధికారులు సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

అస్సాం ప్రభుత్వం వరద బాధితులకోసం 6,25,000 రూపాయలు మంజూరు చేసింది.

పశ్చిమ బెంగాల్ మంత్రి శ్రీ పంతోష్ రాయ్ కలకత్తాలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జల్పాయ్‌గురి, డార్జిలింగ్, కూచ్‌బీహార్‌లలో 1280 చదరపు కిలోమీటర్ల ప్రాంతం వరదలలో మునిగిపోయిందని, నీరు పూర్తిగా తగ్గిపోయేవరకు సంభవించినదీ చెప్పలేమని అన్నారు.

ఇది ఇలా వుండగా రాష్ట్ర అవసరాలను సూచిస్తూ, లోగడ సమర్పించిన వివిధ పత్రాలకి అనుబంధంగా మరొక పత్రం తయారు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, ప్రణాళిక సంఘంలో పశ్చిమ బెంగాల్ విభాగం అధిపతి శ్రీ పి. సి. అనహార్ కోరినట్లు అధికారవర్గాల వల్ల తెలుస్తున్నది. వోడ్లబారి—బర్రకోట మధ్య రైలు వంతెన దెబ్బతిన్న కారణంగా సిలిగురి—అలిపురందర్ మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయినవని ఈ వర్గాలవారన్నారు.

అమెరికా ఉపాధ్యక్ష పదవికి అభ్యర్థిత్వం: ఈగిల్‌టన్ రాజీనామా

వాషింగ్టన్, ఆగస్టు 1 : అమెరికా ఉపాధ్యక్ష పదవికి డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వానికి సెనెటర్ థామస్ ఈగిల్‌టన్ రాజీనామా చేశారు. 1960 అనంతర దశాబ్దంలో విస్తాన, మానసికంగా క్రుంగి పోయిన స్థితి ఏర్పడి మానసిక వైద్యం చేయించుకున్నామని ఆయన వెల్లడించడంతో ఆయన అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా పెల్లుబికిన నిరసనకు ఆయన తలఒగ్గారు.

అధ్యక్ష పదవి అభ్యర్థి జార్జి మెక్‌గవర్న్ నిన్న రాత్రి శ్రీ ఈగిల్‌టన్ నిర్ణయాన్ని ప్రకటించారు. అధ్యక్షుడు నిక్సన్‌ను పదవి నుంచి తొలగించడానికి జరిగే ఉద్యమంలో పర్యవసించనీ ఉన్న మహత్తర సమస్యల నుంచి డెమోక్రాట్లు, వోటర్ల దృష్టిని తమ సహచరుని వైద్య చరిత్ర పక్కకు మళ్లిస్తున్నదని ఆయన అన్నారు.

సెనెటర్ ఈగిల్‌టన్ ఆరోగ్యం అద్భుతంగా ఉన్నట్లు తమకు సంతృప్తి కలిగిందని, అయితే వివాదం కొనసాగింపుల్లో పార్టీ, దేశం మరింతగా వీలిపోతాయని ఉభయులు ఒక నిర్ణయానికి వచ్చామని శ్రీ మెక్‌గవర్న్ చెప్పారు.

సెనెటర్ ఈగిల్‌టన్‌ను ఉపాధ్యక్ష పదవి అభ్యర్థిగా జూలై 13వ తేదీన డెమోక్రాటిక్ పార్టీ సదస్సులో నిర్ణయించడం జరిగింది.

అధ్యక్ష పదవి అభ్యర్థి ప్రచారానికి ఇబ్బంది కలిగించే పాత చరిత్ర తనకు లేదని ఆయన సెనెటర్ మెక్‌గవర్న్‌కు చెప్పారు. అయితే ఒక దశాబ్దం క్రిందట తాము మానసిక చికిత్స ఎల్క్ట్రిక్‌షాక్ చికిత్స పొందామని గత మంగళవారం నాడు ఆయన అంగీకరించారు.

పార్టీ అభ్యర్థిత్వానికి సెనెటర్ ఈగిల్‌టన్ రాజీనామా అమెరికా చరిత్రలో కనీవినీ ఎరుగనిది.

సెనెటర్ మెక్‌గవర్న్ తమ ప్రకటన చిలీ బరులకు చదివి వినిపిస్తున్నప్పుడు సెనెటర్ ఈగిల్‌టన్ ఆయన సరసనే ఉన్నారు.

"నా అంతరాత్మ పరిశుద్ధంగా ఉంది. ఉత్సాహంగా వుంది" అని ఆ ప్రకటన తర్వాత సెనెటర్ ఈగిల్‌టన్ చెప్పారు.

నయాచోర్ వద్ద పాక్ దాడి వార్త అబద్ధం

లోక్‌సభలో ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : నయాచోర్ ప్రాంతంలో పాకిస్తాన్ దళాలు దాడి చేసినట్లు వెలువడిన వార్తలు నిజం కాదని, ఇది కేవలము కట్టు కథ మాత్రమేనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న లోక్‌సభలో చెప్పారు.

సిమ్లా ఒప్పందంపై జరుగుతున్న చర్చలో జోక్యం చేసుకున్న ఆమె పై విధంగా చెప్పారు.

స్థానిక దినపత్రిక ఒకటి ఈ కట్టు కథను ప్రకటించినదని, ప్రజలను రెచ్చగొట్టడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు.

భారత్‌తో యుద్ధమో సామరస్యమో పాక్ ప్రజ తేల్చుకోవాలి. భుట్టో హితవు

న్యూఢిల్లీ, ఆగస్టు 1 : భారత దేశంతో ఎలాంటి సంబంధాలు కావాలో పాకిస్తాన్ ప్రజలు నిర్ణయించుకోవాలని పాక్ అధ్యక్షుడు శ్రీ భుట్టో నిన్న పేర్కొన్నారు.

ఈ ప్రశ్నకు సమాధానంపై ఉపఖండంలో పరిణామాలు ఆధారపడి ఉంటాయని ఆయన చెప్పినట్లు పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

కరాచీలోని అంతర్జాతీయ వ్యవహారాల ఇన్‌స్టిట్యూట్‌లో సిమ్లా ఒప్పందంపై ప్రసంగిస్తూ, ప్రధాన ప్రశ్న ఒప్పందం కాదని, భారత్‌తో శాంతి సాధన మార్గాన నడవ దలిచామా లేక సంఘర్షణ మార్గాన నడవ దలిచామా అన్నదే ప్రధాన ప్రశ్న అనీ ఆయన అన్నారు.

ప్రజల్లో దాదాపు అందరూ సిమ్లా ఒప్పందాన్ని ఆమోదించారని ఆయన తెలిపారు.

ఒప్పందంపై జాతీయ శాసన సభలో ఐదు రోజులపాటు చర్చ జరిగిందని, పాలక పక్షసభ్యులే గాక బాధ్యతాయుతులైన ప్రతిపక్ష నాయకులు కూడా ఒప్పందాన్ని బలపర్చారని శ్రీ భుట్టో చెప్పారు.

తాష్కెంట్‌కు వెళ్లినప్పుడు పాకిస్తాన్ యిప్పటికన్నా మెరుగైన స్థితిలో ఉన్నప్పటికీ, సిమ్లా ఒప్పందం అంతకన్నా హెచ్చు అనుకూలమైన "పత్రం" అని ఆయన అన్నారు.

వివాదగ్రస్త ప్రాంతమైన కాశ్మీర్‌ను గురించి తాష్కెంట్ ప్రకటనలో ఏమీ లేదని, వివాదం విషయంలో ఉభయ పక్షాల వైఖరిని ప్రస్తావించడం ద్వారా కాశ్మీర్ వివాదాన్ని సిమ్లా ఒప్పందం గుర్తించిందని ఆయన చెప్పారు.

కాశ్మీర్ వివాదం యిప్పటికీ భద్రతా మండలి పర్యవేక్షణలో జీవితాలో ఉన్నదని, అయితే యిన్ని సంవత్సరాలుగా అది అలా ఉన్నప్పటికీ మండలి శక్తివంతమైన చర్య గైకొనలేక పోయిందన్న వాస్తవాన్ని ప్రజలు పరిగణనలోకి తీసుకోవాలని శ్రీ భుట్టో అన్నారు.

ద్వైపాక్షికత్వ సూత్రాన్ని ఆమోదించినందున బహుళాబ్యసనమితికి పాలు అవకాశాన్ని వదులుకున్నట్లు కాలేదని, విజ్ఞానికి వివాదాల పరిష్కారానికి ద్వైపాక్షికత్వ విధానం ఒక పద్ధతి అని సమితి నిబంధనావలే సూచిస్తున్నదని ఆయన వివరించారు.

ద్వైపాక్షిక సూత్రం అమెరికా, చైనా, రష్యాతో పాకిస్తాన్ సంబంధాల విషయంలో విజయవంతమైందని ఆయన అన్నారు.

"మన సిద్ధాంతాలను వదలుకోకుండా భారత్‌తో విభేదాలను పరిష్కరించుకోవడానికి ఈ ద్వైపాక్షికత్వ విధానాన్ని అనుసరించి చూడాలి"ని ఆయన చెప్పారు.

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు పెక్టు స్పెషలిస్టు (గుప్త రోగ నిపుణులు) సంప్రదించండి (22 సంవత్సరాల అనుభవం) డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు) నీరసము, నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును.

సంప్రదించు వేళలు : ఉ 8.00 నుండి 1.00 వరకు సా. 4.00 నుండి రా. 9.30

ఆంధ్రప్రదేశ్‌లో 1950లో స్థాపితం.

రాయ్ మెడికల్ హాల్

బ్రాంచి ఆఫీసు : మొదటి అంతస్తు, గాంధినగరం, అలంకార్ టాకీస్ ఎదుట విజయవాడ-3 ఫోన్ : 74658)

హెడ్ ఆఫీసు : మొదటి అంతస్తు, పెయింట్ మేర్కెట్, మనోహరటాకీస్ వద్ద సికింద్రాబాద్ (ఫోన్ : 72184)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao at the Andhra Patrika Press, Andhra Nagar, Vijayawada-3. Editor : Radhakrishna Vijayawada. Phones 5667 & 75226.

కేరళలో 974 మంది మహిళా రైతులకు కార్యకర్తల అరెస్టు

తిరువేంద్రం, ఆగస్టు 1 : రాష్ట్రంలోని 11 జిల్లాలలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ వారి అనుయాయులు ప్రారంభించిన భూమి ఆక్రమణ, పన్నుల వ్యతిరేక ఆందోళనలలో 974 మంది కార్యకర్తలు అరెస్టు అయినారు.

నంద్యాలలో శిక్షణ

కర్నూలు, ఆగస్టు 1 : నంద్యాల బ్లాకులో వ్యవసాయం చేసే 25 మంది మహిళలకు అయిదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వాహకులు చేశారు. నంద్యాల రైతుల శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ రామలింగం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది.

ఖజానా:- మీ అబ్బాయి దగా కోరుతో కలసి జూదం ఆడుతున్నాడు
జమీందారు:- మావాడంతటివాడికి సాల్పడడు. కొమ్మరు:- పుత్రప్రేమ మీకళ్లను పొర కమ్మినుంది మీరునిజాన్ని బాడలేకపోతున్నారు! ఈనిజాన్నిజాలు ఏమిటో
4-8-72 దయచేసి ఆటతో చూడండి

శ్రీరామ ఫిలింస్
నిజం నిరూపిస్తా
రచయిత, దర్శకత్వం, నిర్మాత, నిర్వహణ: ఆనంద్ రామ్
అప్రమత్తుడవై
జనకం సత్యం నిర్మాత: ఆర్. నరసింహారావు సంగీతం: లక్ష్మీకాంత్

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్.

నూతన నటీనటులకు అపూర్వ అవకాశము
భాగ్యోదయా పిక్చర్స్
సమాజానికి సవాల్

దర్శకత్వం : డి. బాలగంగాధర్ తిలక్
నిర్మాత : కె. సత్యనారాయణ
సంభాషణలు : శ్రీ శెట్టి లక్ష్మణరావ్
కథ : రవిశంకర్
నిర్వహణ : జి. వి. రావు
పాడక్షన్ : తుమ్మల నారాయణరావు

ఈ చిత్రంలో కొన్ని ముఖ్య భూమికలు నూతన నటీనటులకు కేటాయించబడినవి. ఆసక్తి, ఉత్సాహము గలవారు తమ ఫోటోలతో బాటు వివరములు క్రింది అడ్రసుకు పంపించగలరు.

భాగ్యోదయ పిక్చర్స్ గాంధీనగరం, విజయవాడ 3

గమనిక:— ముందుగా తెలియపరచనిదే ఇంటర్వ్యూలు జరుపబడవు.

నాకు బట్టలను అతి తెల్లగా ఉతికే పొడరు కావాలి

నాకు రంగు బట్టలను అత్యంత ప్రకాశవంతముగా ఉతికే పొడరు కావాలి

నాకు బట్టలకు, చేతులకు ఎంతో నిరపాయమైన పొడరు కావాలి

ముగ్గురు మహిళలు. మూడు పూర్తిగా వేరైన అవసరములు. కనుక మూడు వేరైన ఉతికే పొడర్లు కావాలా? "అబ్బే అవసరము లేదు." అంటాడు మా పరిశోధనా సాంకేతిక నిపుణుడు. "ఆ మూడు అవసరములను ఒకే ఉతుకు పొడరు ద్వారా తీరుద్దాము."
దాని ఫలితము:
క్రొత్త త్రివిధోపయుక్తమైన డెట్

* క్రొత్త డెట్ హెచ్చు తెల్లని పొడరు—దుస్తులను అతి తెల్లగా ఉతుకుటకు మేలు రకపు పదార్థము.
* క్రొత్త డెట్ అదనముగా బట్టలను శుభ్రపరచే శక్తి గలది. అంటివున్న మట్టిని కూడ వదలింది, రంగు బట్టలను ప్రకాశవంతముగా చేస్తుంది.
* క్రొత్త డెట్ యిచ్చే సమృద్ధియైన నురుగులో ఒక ప్రత్యేకమైన మృదువుగా చేయు పదార్థముంది. అది బట్టలకు ఎంతో నిరపాయమైనది మరియు చేతులకు ఎంతో మృదువుగా ఉంటుంది!

NEW! TRIPLE ACTION det white ASK FOR WHITEST

(క్రొత్త సైజులు : డెట్ 200, 400, 600, 800, 1000)

Shilpi-HFMA 516/71 Tel